## నీలగిరి నిత్యపద్యం

**ఆటవెలది (న్యస్తాక్షరి)**

(స్వా)ర్థచింతనమున సంపదల్ జమచేసి
(గ)ర్వముగను మెలగి ఘనుడనను చు
(త)నదుమేలుకొరకు తప్పులు జేయగా
(ము)ప్పు తప్పనిసరి మురియబోకు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 13 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 17-05-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00




# భారత్‌లో పెరిగిన నిరుద్యోగం

**ఏకంగా 6 నెలల గరిష్టానికి!**

- దేశంలో పెరిగిన నిరుద్యోగిత రేటు
- ఆరు నెలల గరిష్ట స్థాయికి చేరినట్లు తెలిపిన ప్రభుత్వ గణాంకాలు
- పట్టణ ప్రాంతాల్లో తగ్గిన రేటు

న్యూఢిల్లీ: మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
దేశంలో నిరుద్యోగిత రేటు పెరిగింది. 2026 ఏప్రిల్‌లో 5.2 శాతానికి చేరింది. ఇది ఆరు నెలల గరిష్ఠ స్థాయి అని ప్రభుత్వం పేర్కొంది. మార్చిలో ఇది 5.1 శాతంగా ఉండగా, తాజాగా స్వల్పంగా పెరిగినట్లు తెలిపింది. అయితే పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత మాత్రం 10 నెలల కనిష్టానికి తగ్గినట్లు చెప్పింది. ఈ మేరకు కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా పీరియాడిక్

-మిగతా 2 లో



## లొంగిపోయిన బండి భగీరథ్!

- పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో లొంగుబాటు
- ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు
- ముందస్తు సమాచారం ఇచ్చి సరెండర్

తెలంగాణతోపాటు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన బండి భగీరథ్ కేసు కీలక మలుపు తిరిగింది. మధ్యంతర బెయిల్ ఈ దశలో ఇవ్వలేమని హైకోర్టు చెప్పడంతో బండి భగీరథ్ శనివారం రాత్రి పోలీసుల ఎదుట లొంగిపోయారు. పేట్ బషీరాబాద్ పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చి వారి ఎదుట సరెండర్ అయ్యారు. బండి భగీరథ్ కేసులో రాత్రి నుంచి నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ పెద్దరికంతో వ్యవహరించి కుమారుడిని తీసుకొచ్చి అప్పగించాలని రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు. తర్వాత కాసేపటికే హైకోర్టు కూడా ఆయనకు ముందస్తు బెయిల్ పై వచ్చే వారం తీర్పు ఇస్తామని పేర్కొంది.

-2 లో

# మోడీ నిర్ణయం, సామాన్యుల నడ్డి విరచడమే


**యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపు**



- ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుంది
- నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం
- మోడీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది
- ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదు
- రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలింది
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందన

2 లో

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.



## దేశంలో 80 సార్లు పేపర్ లీక్..

- విద్యామంత్రిని తొలగించాలి..
- నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన రాహుల్ గాంధీ..

న్యూఢిల్లీ:
నీట్ పేపర్ లీక్ విషయంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పేపర్ లీక్‌లు దేశ విద్యా వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయని, లక్షలాది మంది యువత భవిష్యత్తును ప్రమాదంలో పడేశాయని ఆయన అన్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని ప్రధానిని డిమాండ్ చేశారు. 22 లక్షల మంది విద్యార్థుల కష్టం, కృషి వృధా అయ్యిందని రాహుల్ గాంధీ అన్నారు. పేపర్ లీక్ వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నప్పటికీ, విద్యాశాఖ మంత్రి మాత్రం ఈ వ్యవహారంతో తమకు సంబంధంలేదని చెబుతున్నారని మండిపడ్డారు. దేశంలో ఇప్పటి వరకు 80 సార్లు పేపర్ లీక్స్ జరిగాయని, సుమారు 2 కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని ఆయన అన్నారు. కేవలం ఇది పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదని, విద్యా వ్యవస్థలో ఒక విస్తృతమైన నెట్‌వర్క్ ఫలితమే అని రాహుల్ గాంధీ అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీతో సంబంధం ఉన్న వ్యక్తుల్ని విద్యావ్యవస్థలో నియమించడం విద్యా సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆరోపించారు.

-మిగతా 2 లో

## సర్ పై అప్రమత్తత అవసరం

- ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నియోజకవర్గ ఇంచార్జీలు, అభ్యర్థులతో మంత్రి పొన్నం సమీక్ష



హైదరాబాద్ మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల విస్తరణ, భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో శనివారం కీలక సమావేశం నిర్వహించారు. మంత్రి క్వార్టర్స్‌లో జరిగిన ఈ సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ క్షన శ్రీశైలం గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే

-మిగతా 2 లో



## తెలంగాణలో జూన్‌లో సర్ ప్రారంభం

- జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే
- జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల
- జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల
- సీఈవో సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్ మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
దేశ వ్యాప్తంగా సర్ ప్రక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్వో లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు బుక్ ఏ కాల్ విత్ బీఎల్వో సదుపాయం కల్పించినట్లు చెప్పారు.

-మిగతా 2 లో



# ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు

- దాయాది దేశానికి భారత ఆర్మీ చీఫ్ స్ట్రాంగ్ వార్నింగ్
- అమాయక పర్యటకులపై పహల్గాంలో గతేడాది ఉగ్రదాడి
- ఈ క్రమంలో పాక్‌కు ఆపరేషన్ సింధూర్‌తో ధీటుగా బదులిచ్చిన ఇండియా
- మళ్ళీ ఆ పరిస్థితులు తలెత్తితే ఊరుకోబోమని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక


-2 లో

**చరిత్రలో ఉంటారో లేదో పాక్ నిర్ణయించుకోవాలి**

# డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ టాప్

**ప్రజాస్వామ్యానికి మనది మాతృదేశం**

- ది హేగ్‌లో ప్రవాస భారతీయులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం
- ప్రవాస భారతీయుల ఉత్సాహం చూస్తుంటే తాను భారత్‌లోని ఏదో పండుగలో పాల్గొన్నట్లుగా అనిపిస్తుంది అన్న మోదీ
- తరాలు మారినా, దేశాలు మారినా భారతీయ కుటుంబ విలువలు, సంస్కృతి మారలేదు
- భారత్, నెదర్లాండ్స్ కలిసి భవిష్యత్ సరఫరా వ్యవస్థపై దృష్టి
- సెమీకండక్టర్ తయారీలో భారత్ కీలక ముందడుగు వేసిందన్న ప్రధాని



న్యూఢిల్లీ: మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులతో నిర్వహించిన సమావేశంలో భారత పురోగతి, ప్రపంచ సవాళ్లు, భారత్- నెదర్లాండ్స్ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రవాస భారతీయుల ఉత్సాహం చూస్తుంటే తాను భారత్‌లోని ఏదో పండుగలో పాల్గొన్నట్లుగా అనిపించిందని ప్రధాని వ్యాఖ్యానించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా అక్కడి భారతీయుల కృషి, ప్రతిభ గురించి ఎంతో ప్రశంసిస్తారని చెప్పారు. నెదర్లాండ్స్ ఆర్థిక వ్యవస్థకు భారతీయులు అందిస్తున్న

-మిగతా 2 లో

## భానుడి భగభగ

- మళ్లీ 45 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్‌లో అత్యధికంగా 44.8 డిగ్రీలు
- గాలిలో తగ్గిన తేమ శాతం...ఉక్కపోతతో అల్లాడుతున్న జనం
- పలు జిల్లాల్లో కురిసిన వర్షం



2 లో



## బంగారం ధరల్లో పతనం

- పదిగ్రాములపై రూ.980ల మేర తగ్గిన ధర
- రూపాయి మారకం కనిష్టానికి చేరిక

న్యూఢిల్లీ,
భారత్‌లో శనివారం కూడా బంగారం, వెండి ధరల్లో పతనం కనిపించింది. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు యూఎస్ డెట్ సెక్యూరిటీలపై రాబడులు పెరగడం, డాలర్ బలపడుతున్న నేపథ్యంలో దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర శుక్రవారంతో పోలిస్తే రూ.980ల మేర తగ్గి రూ.1,56,930కు పడిపోయింది. 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.900ల మేర తగ్గి రూ.1,43,850కు చేరుకుంది. నగరంలో కిలో వెండి ధర రూ.15 వేల మేర తగ్గి రూ.2.9 లక్షలకు దిగింది. దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సగటున రూ.950 మేర తగ్గింది. వెండి ధరలో రూ.10 వేల మేర కోత పడింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,910కు చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,47,500 వద్ద ట్రేడవుతోంది. న్యూఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి

-మిగతా 2 లో

# భారత్‌లో పెరిగిన నిరుద్యోగం

మొదటి తరువాయి

లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) నెలవారీ బులెటిన్‌లో పేర్కొంది.

**గ్రామీణ ప్రాంతాల్లోనే నిరుద్యోగిత పెరుగుదల**

దేశవ్యాప్తంగా నిరుద్యోగిత పెరగడానికి ప్రధాన కారణం గ్రామీణ భారతదేశమేనని నివేదిక తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు మార్చిలో 4.3 శాతం ఉండగా, ఏప్రిల్‌లో లి4.6 శాతానికిలి పెరిగింది. ఇక పట్టణ ప్రాంతాల్లో మాత్రం నిరుద్యోగిత 6.8 శాతం నుంచి లి6.6 శాతానికిలి తగ్గింది. ఇది ఏప్రిల్ తర్వాత నమోదైన అత్యల్ప స్థాయి అని గణాంకాలు తెలిపాయి. జనవరి-మార్చి త్రైమాసికంలో 6.6 శాతం నమోదైంది.

**పట్టణ మహిళలకు ఉపాధి అవకాశాలు - జాతీయ స్థాయిలో సవాళ్లు**

పట్టణ ప్రాంతాల్లో ఈ మెరుగుదల ముఖ్యంగా మహిళల్లో స్పష్టంగా కనిపించింది. పట్టణ మహిళల నిరుద్యోగిత రేటు మార్చిలో 9.0 శాతం ఉండగా, ఏప్రిల్‌లో లి8.5 శాతానికిలి తగ్గింది. ఇది ఏడాది కనిష్ట స్థాయిని సూచిస్తుంది. పట్టణ పురుషుల నిరుద్యోగిత కూడా 6.1 శాతం నుంచి 5.9 శాతానికి తగ్గింది. దేశవ్యాప్తంగా చూస్తే మహిళల ఉద్యోగ పరిస్థితి ఇంకా సవాల్‌తోనే ఉందని నివేదిక తెలిపింది. మహిళల మొత్తం నిరుద్యోగిత రేటు మార్చిలో 5.3 శాతం ఉండగా, ఏప్రిల్‌లో 5.4 శాతానికి పెరిగింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 5.0 శాతంగా నమోదైంది. ఇక పురుషుల నిరుద్యోగిత కూడా మార్చిలో 5.0 శాతం నుంచి ఏప్రిల్‌లో 5.1 శాతానికి పెరిగింది. అయితే 2025 ఏప్రిల్‌లో నమోదైన 5.2 శాతంతో పోలిస్తే స్వల్పంగా తక్కువగానే ఉంది.

# దేశంలో 80 సార్లు పేపర్ లీక్..

మొదటి తరువాయి

ఆర్ఎస్ఎస్ తో సంబంధం ఉన్న వ్యక్తుల్ని వైస్ ఛాన్సలర్లుగా నియమిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్-బీజేపీ విద్యావ్యవస్థను నాశనం చేసిందని, విద్యా వ్యవస్థ కేవలం డబ్బు సంపాదించే సాధనంగా మారిందని అన్నారు. పేపర్ లీక్‌లో ప్రమేయం ఉన్న వారిని అరెస్ట్ చేయాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. పదే పదే జరుగుతున్న పేపర్ లీక్స్ విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోందని అన్నారు.

# సర్ పై అప్రమత్తత అవసరం

మొదటి తరువాయి

ఆది శ్రీనివాస్, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మండలాల వారీగా పార్టీ సమావేశాలు నిర్వహించి, క్షేత్రస్థాయిలో కార్యకలాపాలను వేగవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులకు సూచనలు చేసినట్లు సమాచారం. అలాగే సర్ (ఓటరు జాబితా సవరణ) కార్యక్రమంపై నియోజకవర్గ ఇంచార్జీలు, కోఆర్డినేటర్లు అప్రమత్తంగా ఉండాలని సమావేశంలో స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ నేతలు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. పార్టీలో ప్రారంభం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న నాయకులకు గుర్తింపు ఇవ్వాలని, నామినేటెడ్ పార్టీ పదవుల విషయంలో పార్టీ నిర్ణయించిన మూడు సంవత్సరాల ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాలని చర్చ జరిగింది. సమావేశం అనంతరం ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్ తో కరీంనగర్ పార్లమెంట్ ముఖ్య నేతలు జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ ఓటరు జాబితా సవరణ అంశంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో బీఎల్ఏల నియామకాన్ని గ్రామస్థాయిలో పూర్తి చేయాలని, కొత్త మండల అధ్యక్షుల నియామకంతో పాటు మండల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని పీసీసీ ఆదేశించింది. బీఎల్ఏల వివరాలను డీసీసీల ద్వారా కలెక్టర్లకు చేరవేయాలని నేతలకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

# తెలంగాణలో జూన్‌లో సర్ ప్రారంభం

మొదటి తరువాయి

ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేరుస్తారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 - 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు. 2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు. 2002లో రాష్ట్రంలో సర్ చేశారని సీఈవో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలన్నదే ఎస్ఈఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. పొలిటికల్ పార్టీలకు కూడా రాబోయే సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్ల మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.

# బంగారం ధరల్లో పతనం


మొదటి తరువాయి

ధర రూ.1,57,080గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,44,000గా ఉంది. ముంబైలో 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,930కు చేరుకోగా 22 క్యారెట్ల వెండి ధర 1,43,850కు చేరింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో కిలో వెండి ధర రూ.3 లక్షల మార్కు దిగువకు చేరుకుంది. చెన్నైలో గరిష్ఠంగా కిలో వెండి రూ.2.9 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇదిలావుంటే భారత కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ శుక్రవారం ఒక దశలో 50 పైసలు క్షీణించి రూ.96.14కు చేరుకుంది. డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.96 మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలతోపాటు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మళ్లీ పెరగడం, డాలర్ బలోపేతం, దేశీయంగా ధరలు మరింత ఎగబాకవచ్చన్న ఆందోళనలు ఇందుకు ప్రధాన కారణమయ్యాయి. అయితే, ఆర్‌బీఐ జోక్యంతో రూపాయి మళ్లీ కాస్త కోలుకుంది. దాంతో డాలర్‌తో మారకం రేటు 17 పైసల నష్టంతో రూ.95.81 వద్ద ముగిసింది. ఇది కనిష్ఠ ముగింపు స్థాయి కూడా. గురువారం సెషన్‌లో డాలర్‌తో రూపీ మారకం రేటు 2 పైసలు లాభపడి రూ.95.64 వద్ద క్లోజైంది. అంతర్జాతీయంగా ఆరు ప్రధాన కరెన్సీలతో పోలిస్తే డాలర్ ఇండెక్స్ 0.34 శాతం పెరిగి 99.15 స్థాయిలో ట్రేడైంది. బ్రెంట్ ముడి చమురు బ్యారల్ ధర ఒక దశలో 3.14 శాతం పెరిగి 109.04 డాలర్లకు చేరుకుంది. 6 రోజుల్లో 2 శాతం డౌన్: గడిచిన 6 ట్రేడింగ్ సెషన్లలో డాలర్‌తో రూపాయి మారకం విలువ దాదాపు 2 శాతం క్షీణించిందిద

# భానుడి భగభగ

**-మళ్లీ 45 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు**
**-ఆదిలాబాద్‌లో అత్యధికంగా 44.8 డిగ్రీలు**
**-గాలిలో తగ్గిన తేమ శాతం...ఉక్కపోతతో అల్లాడుతున్న జనం**
**-పలు జిల్లాల్లో కురిసిన వర్షం**

హైదరాబాద్



రాష్ట్రంలో ఎండలు మండిపో తున్నాయి. మళ్లీ ఎండలు క్రమంగా పెరుగుతూ 45 డిగ్రీలకు చేరుతున్నాయి. శనివారం ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 44.8 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. రాత్రి పూట కూడా కనిష్ట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలకుపై నమోదవుతున్నట్లు గమనార్హం. మధ్యా హ్నం పూట వేడిగాల్పులు కూడా వీస్తున్నాయి. సాయంత్రం పూట కాస్త ఎండ తగ్గినప్పటికీ ఉబ్బరింపు అలాగే ఉంటున్నది. తీవ్ర ఉబ్బరంతో ఇండ్లలో ఉండలేని పరిస్థితి. అన్ని జిల్లాల్లోనూ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు నమోదు అవుతుండటంతో వాతావరణ శాఖ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. వచ్చే రెండు రోజుల్లో కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ఆదిలాబాద్ జిల్లాల్లో 45 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉండటంతో ఆ జిల్లాలకు తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాత్రి పూట ఉష్ణోగ్రతలు కూడా 30 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అత్యధికంగా 31.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. రామగుండం, కొత్తగూడెం, హైదరాబాద్ జిల్లాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి. వేగంగా విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయి.

# లొంగిపోయిన బండి భగీరథ్!

హైదరాబాద్

తెలంగాణతోపాటు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన బండి భగీరథ్ కేసు కీలక మలుపు తిరిగింది. మధ్యంతర బెయిల్ ఈ దశలో ఇవ్వలేమని హైకోర్టు చెప్పడంతో బండి భగీరథ్ శనివారం రాత్రి పోలీసుల ఎదుట లొంగిపోయారు. పేట్ బషీరాబాద్ పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చి వారి ఎదుట సరెండర్ అయ్యారు. బండి భగీరథ్ కేసులో రాత్రి నుంచి నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ పెద్దరికంతో వ్యవహరించి కుమారుడిని తీసుకొచ్చి అప్పగించాలని రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు. తర్వాత కాసేపటికే హైకోర్టు కూడా ఆయనకు ముందస్తు బెయిల్ పై వచ్చే వారం తీర్పు ఇస్తామని పేర్కొంది. ఈ రెండింటిపై చర్చ జరుగుతున్న టైంలోనే బండి భగీరథ్ దేశం విడిచి వెళ్లిపోకుండా ఉండేందుకు పోలీసులు లుకౌట్



నోటీసుల జారీ చేశారు. మరోవైపు ఆయన కోసం పోలీసులు టీమ్లుగా ఏర్పడి హైదరాబాద్, ఢిల్లీ, కరీంనగర్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. స్నేహితులు, బంధువుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. చివరకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఇంటిలో కూడా పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇలా అన్ని వైపుల నుంచి లాక్ చేశారు. దీంతో ఆయన లొంగిపోవాల్సి వచ్చింది. ఆయన్ని అరెస్టు చేసిన తర్వాత పోలీసులు కేసుకు సంబంధించిన వివరాలు ప్రకటించే అవకాశం ఉంది. మే 8వ తేదీన కేసు నమోదు అయినప్పటి నుంచి ఈ కేసు అనేక రకాల మలుపు తిరుగుతూనే ఉంది. అప్పటి నుంచి బండి భగీరథ్ పరారీలో ఉన్నారు. పోలీసు విచారణకు రావడానికి సమయం కోరారు. ఇంతలో ముందస్తు బెయిల్ వస్తుందని ప్రయత్నించారు. ఆ ప్లాన్ వర్కౌట్ కాకపోవడంతో ఇప్పుడు లొంగిపోయారు. మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌లో భగీరథ్ తనపై లైంగిక దాడికి పాల్పడినట్టు 17 ఏళ్ల బాలిక ఫిర్యాదు మేరకు మే 8న కేసు నమోదయ్యింది. పోక్సో చట్టంలోని సెక్షన్ 11, 12లతో పాటు బీఎన్ఎస్ లోని 74, 75 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ విచారణ సాగుతున్న సమయంలోనే తనను బ్లాక్ మెయిల్ చేసి ఫిర్యాదురాలి కుటుంబం డిమాండ్ చేసిందని బండి భగీరథ్ కరీంనగర్‌లో ఫిర్యాదు చేశారు.

# మోడీ నిర్ణయం, సామాన్యుల నడ్డి విరచడమే

హైదరాబాద్

దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు. నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న



హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్టకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోడీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోడీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోడీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతకం అవుతుందని, కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఉగ్రవాదులను ఉసికొల్పితే అంతే సంగతులు

న్యూఢిల్లీ:

పొరుగు దేశం పాకిస్తాన్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, భారత్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు కొనసాగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఒకవేళ తీవ్రవాదులకు ఆశ్రయం కల్పించి భారత్‌పై ప్రయోగిస్తే చరిత్రలో ఉంటారో లేదో పాక్ డిసైడ్ చేసుకోవాలని అన్నారు. ఢిల్లీలోని మానెక్షా సెంటర్‌లో 'యూనిఫామ్ అన్‌వీల్డ్' నిర్వహించిన ఒక ఇంటరాక్టివ్ సెషన్‌లో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పాల్గొన్నారు. గతేడాది ఆపరేషన్ సింధూర్‌కు దారితీసిన పరిస్థితులు మళ్ళీ తలెత్తితే భారత సైన్యం ఎలా స్పందిస్తుందని ఆయనను ప్రశ్నించగా ధీటుగా బదులిచ్చారు. పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ చేపట్టి ఇటీవలే ఏడాది పూర్తైంది. ఆపరేషన్ సింధూర్ మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకున్న కొద్ది రోజుల తర్వాత సేనా సంవాద్ కార్యక్రమంలో భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం పెంచి పోషిస్తే ఊరుకోబోమని పాకిస్తాన్‌కు గట్టి సందేశాన్ని ఇచ్చారు. టెర్రరిజానికి వ్యతిరేకంగా దేశ వైఖరిని పునరుద్ఘాటించారు. అయితే గతంలోనూ ఆపరేషన్ సింధూర్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది. ఆపరేషన్ సింధూర్ త్రివిధ దళాల సమన్వయానికి నిదర్శనమని కొనియాడారు. భద్రతా సవాళ్లను




ఎదుర్కోవడంలో భారత సైనిక సన్నద్ధత ఈ ఆపరేషన్ ద్వారా స్పష్టమైందని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలు చేశామని చెప్పారు. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో భారత త్రివిధ దళాలు అత్యంత సమర్థవంతంగా పనిచేశాయని గుర్తు చేసుకున్నారు. ఈ ఆపరేషన్ ద్వారా పాక్, పీఓకేలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేయగలిగామని పేర్కొన్నారు. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చామని వెల్లడించారు. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించామని వివరించారు. పాకిస్తాన్ చిన్న తప్పు చేసినా భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా అప్పట్లోనే తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగా ఉన్నా ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయని అభిప్రాయపడ్డారు. కాగా, గతేడాది జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక పర్యటకులపై ముష్కరులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ కాల్పుల్లో 26 మంది టూరిస్టులు మరణించారు. ఈ ఉగ్రదాడికి ప్రతీకారంగా గతేడాది మే 7వ తేదీ తెల్లవారుజామున ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది భారత్. పాకిస్తాన్, పీఓకేలోని పలు ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై కచ్చితమైన దాడులు చేసింది. దాదాపు 100 మంది ముష్కరులను మట్టుబెట్టింది. దీంతో భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత సైనిక స్థావరాలు, పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడులకు ప్రయత్నించింది. ఆ దాడులను భారత్ సమర్థవంతంగా అడ్డుకుంది. తీవ్ర ప్రతి దాడులకు దిగి పాక్‌కు చుక్కలు చూపించింది. అత్యంత కచ్చితత్వంతో పాక్‌లోని దాదాపు డజను సైనిక స్థావరాలను నేలమట్టం చేసింది. అందులో పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్స్ ఉన్న నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో పాటు సర్గోధా, భోలారీ వైమానిక స్థావరాలు కూడా ఉన్నాయి. దాడుల్లో అవి ధ్వంసమైన తీరు ఉపగ్రహ చిత్రాల్లో కనిపించింది. ఆ తర్వాత మే 10న ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ)ల మధ్య ప్రత్యక్ష చర్చలు జరిగాయి. దీంతో భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు తగ్గాయి. అయినప్పటికీ పలు వేదికలపై భారత్‌పై యుద్ధంలో తామే గెలిచామని పాక్ ప్రగల్భాలు పలికింది. వాటిని కూడా భారత అధికారులు సమర్థంగా తిప్పికొట్టారు.

# డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ టాప్


మొదటి తరువాయి

సేవలపై ప్రతి భారతీయుడు గర్విస్తున్నాడన్నారు. ది హేగ్ నగరం భారత్- నెదర్లాండ్స్ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్నో కష్టాలను దాటుకుని అక్కడ స్థిరపడిన భారతీయ కుటుంబాల కథలు కేవలం వలసల కథలు కావని, అవి అభివృద్ధి, ఆత్మవిశ్వాసానికి ప్రతీకలని అన్నారు. తరాలు మారినా, దేశాలు మారినా భారతీయ కుటుంబ విలువలు, సంస్కృతి మారలేదని కొనియాడారు. డచ్ భాషను స్వీకరించినా తమ మూల భాషలను, సంప్రదాయాలను ప్రవాస భారతీయులు వదల్లేదని అభినందించారు. ప్రపంచం ప్రస్తుతం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ అన్నారు. ముందుగా కరోనా మహమ్మారి వచ్చిందని, ఆ తర్వాత యుద్ధాలు ప్రారంభమయ్యాయని, ఇప్పుడు ఇంధన సంక్షోభం ప్రపంచాన్ని వేధిస్తోందని తెలిపారు. ఈ దశకం ప్రపంచానికి డిజిటల్ దశకంగా మారుతోందని వ్యాఖ్యానించారు. పరిస్థితులు త్వరగా మారకపోతే గత ఎన్నో దశాబ్దాల అభివృద్ధి ఫలితాలు చెదిరిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రపంచ జనాభాలో పెద్ద వర్గం పేదరికంలోకి జారిపడే పరిస్థితి రావచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు రెసిలియంట్ సప్లై చైన్ పై దృష్టి పెడుతున్నాయని ప్రధాని తెలిపారు. భారత్, నెదర్లాండ్స్ కలిసి విశ్వసనీయమైన, పారదర్శకమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన సరఫరా వ్యవస్థను రూపొందించేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం కోసం రెండు దేశాల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. 21వ శతాబ్దంలో




భారత్ అవకాశాల భూమిగా ఎదుగుతోందని ప్రధాని పేర్కొన్నారు. భారత్ ఒకేసారి టెక్నాలజీ ఆధారిత దేశంగా, మానవీయ విలువలను కాపాడే దేశంగా ముందుకు సాగుతోందన్నారు. భారత్ ఎంత పురాతనమో, అంత ఆధునికంగా కూడా మారుతోందని వ్యాఖ్యానించారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రస్తుతం దేశంలో నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని చెప్పారు. స్టార్టప్ రంగంలోనూ భారత్ వేగంగా ఎదుగుతోందని, ఒకప్పుడు కేవలం యూనికార్న్ కంపెనీలు మాత్రమే ఉండగా ఇప్పుడు 100కు పైగా ఉన్నాయని వెల్లడించారు. సెమీకండక్టర్ రంగంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధాని స్పష్టం చేశారు. దేశంలో ఇప్పటికే సెమీకండక్టర్ ప్లాంట్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలో 'మేడ్ ఇన్ ఇండియా' చిప్‌లు ప్రపంచ మార్కెట్లో కనిపిస్తాయని తెలిపారు. భవిష్యత్ సాంకేతిక రంగాల్లో భారత్ స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందుకు వెళ్తోందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష్ట పెరుగుతోందని ప్రధాని మోదీ చెప్పారు. ఏబీ సమ్మిట్, జీ20 సమావేశాలను భారత్ విజయవంతంగా నిర్వహించగలిగిందని పేర్కొన్నారు. ప్రపంచ సమస్యల పరిష్కారంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. భారత ప్రజాస్వామ్య బలం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. ప్రస్తుతం దేశంలో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని చెప్పారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారని వెల్లడించారు. యూరప్ దేశాల మొత్తం జనాభాను కలిపినా 64 కోట్ల మంది ఉండరంటూ భారత ప్రజాస్వామ్య విస్తృతిని వివరించారు. ప్రపంచానికి ప్రజాస్వామ్యానికి భారత్ మాతృదేశమని పేర్కొన్నారు. మే 16 తేదీ తన జీవితంలో ప్రత్యేకమని ప్రధాని గుర్తు చేసుకున్నారు. 2014 మే 16న లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడి దేశంలో స్థిరమైన మెజార్టీ ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. ప్రజల విశ్వాసమే తనకు అతిపెద్ద బలం అని పేర్కొన్నారు. 'నేను-నేను' నుంచి 'మనము' అనే మార్గాన్ని ఎంచుకున్నాను. మీ సంతోషమే నా సంతోషం, మీ అభివృద్ధి నా బాధ్యత అని అన్నారు. 13 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా ప్రజల మద్దతు పొందడం తన అదృష్టమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. కోట్లాది భారతీయుల ఆశీర్వాదమే తనకు శక్తినిస్తోందని తెలిపారు.

## గొలుసుకట్టు కాలువలు పునరుదించాలని బీజేపీ డిమాండ్




**హుస్నాబాద్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎల్కతుర్తి మండలంలోని 20 గ్రామాలకు నీరందించే గొలుసుకట్టు కాలువలు, పిల్ల కాలువలు పూడికతో నిండిపోవడం, అక్రమణలకు గురై దయనీయ స్థితికి చేరాయని బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం ముందే ప్రభుత్వం నిధులు విడుదల చేసి కాలువల పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలు, ప్రజల ఆస్తులను పణంగా పెట్టే నిర్లక్ష్యాన్ని బీజేపీ సహించబోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శంకరయ్య, ఆడెపు శ్రీవర్ధన్, కొడం రమేష్, మాటూరు విద్యాసాగర్, చీరాల రంజిత్, సూదిరెడ్డి సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలువల పునరుద్ధరణకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు.

## మహిళ మెడలో పుస్తెల తాడు చోరీ



**బెజ్జంకి, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చిలపూర్, రెగ్యులపల్లి గ్రామాల్లో శనివారం తెల్లవారు జామున దొంగలు బీభత్సం సృష్టించారు. బయట మేడలో నిద్రిస్తున్న మహిళల పుస్తెల తాళ్లను దుండగులు అపహరించడం కలకలం రేపింది. చిలపూర్‌కు చెందిన నిషాని శాంతవ్వతో పాటు మరో మహిళ బంగారు గొలుసును దొంగలు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాలను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మహిళల మేడల్లోకి చేరి పుస్తెల తాళ్లను అపహరించిన ఘటనతో గ్రామాల్లో భయాందోళన నెలకొంది.

## పది రోజుల్లో వడ్లు తరలిస్తామని ఎమ్మార్వో హామీ



**గన్నేరువరం, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చీమలకుంటపల్లి ఐకెపి కేంద్రంలో వడ్లు తూకం వేయడంలో ఆలస్యం, లారీలు రాకపోవడం వల్ల వర్షాలు పడితే పంట నష్టమవుతుందనే ఆందోళనతో రైతులు ధర్నాకు సిద్ధమయ్యారు. ఈ సమయంలో కేంద్రానికి చేరుకున్న ఎమ్మార్వో రైతులతో మాట్లాడి పై అధికారులతో చర్చించి పది రోజుల్లో వడ్లన్నీ తరలిస్తామని హామీ ఇచ్చారు. అధికారుల మాట విని రైతులు ఆందోళనను విరమించారు. పది రోజుల్లో వడ్లు తరలించకపోతే మళ్లీ ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై ఎస్ఎఫ్ఐ నిరసన




**కరీంనగర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా వసూలు చేస్తున్న ఫీజులపై నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ డిమాండ్ చేశారు. రామడుగు మండల కేంద్రంలో ఎంఈఓ లేకపోవడంతో ఆఫీస్ రూమ్ తలుపుకు వినతిపత్రం పెట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు ఆర్భాటాలతో తల్లిదండ్రులను ఆకర్షించి, తర్వాత అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. జిల్లా విద్యాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోజ్, నవీన్ పాల్గొన్నారు. విద్యార్థులపై భారాన్ని తగ్గించేందుకు ఫీజుల నియంత్రణ చట్టం అమలు అత్యవసరమని ఎస్ఎఫ్ఐ స్పష్టం చేసింది.

## విద్యుత్ నియంత్రణ మండలికి ధన్యవాదాలు



**ఇల్లంతకుంట, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండలంలోని 35 గ్రామాల విద్యుత్ వినియోగదారుల నుంచి సంతకాలు సేకరించి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలికి ధన్యవాదాలు తెలిపారు. సిరిసిల్ల సెస్ సంస్థను రద్దు చేసి టీఎస్ఎన్‌పీడీసీఎల్‌కు అప్పగించడం ద్వారా పారదర్శక సేవలు, ఆధునిక సాంకేతికతతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించారని మండల యువజన సంఘాల అధ్యక్షుడు బెంద్రం తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా పది రోజుల పాటు సంతకాలు చేసి వాటిని మండలి కార్యాలయానికి పంపిస్తున్నామని తెలిపారు. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడినందుకు విద్యుత్ నియంత్రణ మండలికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నల్సా పథకాలపై అవగాహన సదస్సు




**మానకొండూర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ (నల్సా) పథకాలపై మానకొండూర్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే. రాణి ఆదేశాల మేరకు సభ్యులు, న్యాయవాదులు మహిళా సంఘాల ప్రతినిధులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లల రక్షణ కోసం పోక్సో చట్టం, మహిళల అక్రమ రవాణా నివారణ పథకాలపై వివరించారు. న్యాయ సహాయం కోసం 15100, మహిళా హెల్ప్‌లైన్ 1091, చైల్డ్‌లైన్ 1098 నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు చట్టాన్ని తెలుసుకుంటే కుటుంబం, గ్రామం రక్షణ కవచంలా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రాజేందర్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, అకౌంటెంట్ రజితతో పాటు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. మహిళలు, పిల్లల రక్షణకు నల్సా ప్రత్యేక పథకాలు కీలకమని నిర్వాహకులు తెలిపారు.

## సీసీ రోడ్ల నిర్మాణంపై బీఎస్పీ ఆగ్రహం



**హుస్నాబాద్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: హుస్నాబాద్ మున్సిపాలిటీ 14వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని బీఎస్పీ పార్టీ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత రోడ్లను తొలగించకుండా వాటిపైనే ఎత్తు పెంచుతూ కొత్త రోడ్లు వేయడం వల్ల వర్షాకాలంలో మళ్లీ వరద ముప్పు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడతారని ఆయన ఆరోపించారు. ప్రజల సౌకర్యాల కంటే కాంట్రాక్టర్ లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు. మున్సిపాలిటీకి మంజూరైన రూ.10 కోట్ల అభివృద్ధి నిధులు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించకుండా ఇప్పటికే అభివృద్ధి చెందిన వార్డుల్లోనే పనులు జరుగుతున్నాయని విమర్శించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు పనుల నాణ్యతను పరిశీలించకపోవడం వల్ల గతంలో నిర్మించిన డ్రైనేజీలు, రోడ్లు కొట్టుకుపోయాయని తెలిపారు. ప్రజాధనం దుర్వినియోగంపై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వినాయకనగర్ వరద ముప్పును నివారిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని ఆరోపించారు. వెనుకబడిన వార్డులకు ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాలని, ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని బీఎస్పీ పార్టీ మున్సిపల్ కమిషనర్‌ను కోరింది.

## చిట్టి చేమంతుల సినీ గీతాలు కార్యక్రమం విజయవంతం




**కరీంనగర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ కళాభారతిలో శ్రీ శారద సంగీత విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన "చిట్టి చేమంతుల సినీ గీతాలు" కార్యక్రమం ఘనంగా జరిగింది. చిన్నారులు తమ మధుర గానంతో ప్రేక్షకులను అలరించి, సినీ పాటల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావుల అపర్ణ, నరేష్ కుమార్ హాజరై చిన్నారుల ప్రతిభను అభినందించారు. గురువులు విద్యార్థులకు ఆశీస్సులు అందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు బొజ్జ రేవతి మాట్లాడుతూ, "చిన్నారుల్లో సంగీతంపై ఆసక్తి పెంపొందించడం లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఐకెపి కేంద్రంలో ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యంపై బీజేపీ నిరసన



**కరీంనగర్ రూరల్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
6వ డివిజన్ బొమ్మకల్--గుంటూరుపల్లిలో ఐకెపి కేంద్రంలో వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న నిర్లక్ష్యం, సమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. రైతులు కనీస మద్దతు ధర చెల్లించకుండా కామన్ ధర చెల్లించడం, గన్నీ సంచుల కొరత, రవాణా సౌకర్యాల లోపం, ఎండాకాలంలో కనీస వసతులు లేకపోవడం, బస్తాకు 43 కిలోలు ఎక్కువగా తూకం వేయడం వంటి సమస్యలను బీజేపీ నాయకులు ప్రస్తావించారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ రహదారి వద్ద శివాజీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, రైల్వే బోర్డు సభ్యుడు పాశం తిరుపతి, సీనియర్ నాయకులు అసిరి తిరుపతి, గాలిపెల్లి నారాయణ, కాల్వ రామచంద్రం, పుట్టపాక శ్రీధర్, పెద్ది లక్ష్మణ్, పోగుల సాయిచంద్, నేరెళ్ళ శశి, శంకర్, సంఘం అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.

## వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్‌లో అజయ్ విజయానికి కలెక్టర్ అభినందనలు




**పెద్దపల్లి, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా పెద్దకల్వాల గ్రామానికి చెందిన ఎరవేన అజయ్ వరల్డ్ అథ్లెటిక్స్ కోచింగ్ కోర్స్ లెవెల్--1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, లెవెల్--2 శిక్షణకు అర్హత పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం అజయ్‌ను అభినందించారు. అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుండి 6 వరకు బెంగళూరులో నిర్వహించిన లెవెల్--1 కోర్సులో అజయ్ విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారు. బీపీఈడీ పూర్తి చేసి గత ఎనిమిది సంవత్సరాలుగా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా సేవలందిస్తున్న ఆయన శిక్షణలో అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చారని తెలిపారు. భవిష్యత్తులో పెద్దపల్లి జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెట్లను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కోర్సును పూర్తి చేశానని అజయ్ పేర్కొన్నారు. తన ప్రయాణంలో సహకరించిన పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొమ్ము గట్టయ్యతో పాటు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అజయ్ విజయంతో జిల్లా క్రీడా రంగానికి కొత్త ఉత్సాహం చేకూరిందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందితున్నాం

- జిల్లా విద్యాధికారి శారదా



**పెద్దపల్లి, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నామని జిల్లా విద్యాధికారి శారదా తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ప్రభుత్వం విద్యా శాఖలో పెను మార్పులు తీసుకురానుందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. క్యాంపులో శిక్షణ పొందిన విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్, టీ-ఫైబర్ సంస్థ మేనేజర్ శ్రీరామ్ రాహుల్, సిఆర్పిలు బాలసాని వెంకటేశం, సుందరగిరి శ్రీనివాస్, కుంబాల సుధాకర్, యూసుఫ్, టీ-ఫైబర్ సంస్థ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్‌కి అవసరమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని అధికారులు స్పష్టం చేశారు.

# హిందూ సంస్కృతి భావితరాలకు అందించాలి



**కరీంనగర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రీపురంలో జరిగిన హిందూ సమ్మేళనంలో ఆరెస్సెస్ విభాగ్ ప్రచార ప్రముఖ్ శంకరయ్య మాట్లాడుతూ హిందూ సంస్కృతి గొప్పదని, దాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారతదేశం ఆధ్యాత్మిక, ధార్మిక విజ్ఞాన సంపదకు నిలయమని, అనేక మహనీయులు దేశ వైభవాన్ని సుసంపన్నం చేశారని అన్నారు. ప్రస్తుతం లవ్ జిహాద్, మతమార్పిడులు, గోవధలు, హిందువులపై ఆకృత్యాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం అనైక్యత అని, హిందువులంతా ఏకమై ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కంచర్ల శ్రీలత, బోయినపల్లికి చెందిన ముక్తానంద స్వామి ప్రసంగించారు. కార్యక్రమంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.బల్మూరి రామచందర్ రావు, కోల అన్నారెడ్డి, మదాసు రామరావు, చిందం శ్రీనివాస్, చావా నాగేశ్వర్ రావు, జయ రామకృష్ణ, దాసరి అంజారెడ్డి, కట్ట లక్ష్మన్ రెడ్డి, సి.హెచ్. సత్యనారాయణ, వెంకట రత్నం, శ్రీనివాస్ రెడ్డి, నల్ల రాజయ్య, మద్ది నారాయణ, మాడిశెట్టి అశోక్, గంధం నర్మద, నిమ్మనేని లక్ష్మణ్ రావు, మధుగంటి గంగరెడ్డి, ఆనంద్ కుమార్, రావుల సమ్మయ్యతో పాటు ప్రాంత ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.హిందూ ఐక్యతే సమాజ బలమని వక్తలు పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలపై పిడిశెట్టి రాజు డిమాండ్



**హుస్నాబాద్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు వెంటనే పనిముట్లు అందించాలని, గడ్డపార మోన ఖర్చుల కోసం రూ.200 ప్రత్యేకంగా కేటాయించాలని, పే స్లిప్పులు ఇవ్వాలని ప్రముఖ సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు డిమాండ్ చేశారు. హసన్‌పర్తి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆయన మాట్లాడుతూ, రెండు దశాబ్దాలు గడిచినా కూలీలకు సరైన పనిముట్లు అందకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో ఇచ్చే పే స్లిప్పులు లేకపోవడంతో చెల్లింపులపై స్పష్టత లేకుండా పోతుందని పేర్కొన్నారు.కేంద్రం తీసుకొస్తున్న 40 శాతం రాష్ట్ర వాటా విధానం వల్ల ఉపాధి హామీ పనులు దెబ్బతినే ప్రమాదం ఉందని, నిధులను ఇతర రంగాలకు మళ్లించడం పేద కార్మికులకు అన్యాయమని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజు, మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కూలీల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పిడిశెట్టి రాజు స్పష్టం చేశారు.

# రైతులు సన్న వరి సాగు పెంచాలి

**- కలెక్టర్ హైమావతి**



**హుస్నాబాద్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో ఆహార భద్రత కోసం రైతులు సన్న వరి సాగు పెంచాలని, ప్రస్తుత రబీ ధాన్యం కొనుగోలు--దిగుమతి ప్రక్రియలో జాప్యం లేకుండా మిల్లర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కె. హైమావతి సూచించారు.హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ గోదాంలు, పందిళ్ల గ్రామంలోని రైస్ మిల్లులను పరిశీలించిన ఆమె, రైతులకు నష్టం లేకుండా ధాన్యం నిల్వ, మిల్లింగ్ సజావుగా జరగాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా స్థానిక వాహనాలతో వేగంగా మిల్లులకు తరలించాలని, హమాలీల కొరత లేకుండా షిఫ్ట్‌ల వారీగా కార్మికులను అందుబాటులో ఉంచాలని సూచించారు.సన్న వరి సాగు పెంచితే బోనస్ లభిస్తుందని, జిల్లాలో పండిన బియ్యం స్థానిక అవసరాలకు సరిపడేలా చూడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాను సన్న బియ్యం ఉత్పత్తిలో ముందంజలో నిలపడం లక్ష్యమని కలెక్టర్ హైమావతి స్పష్టం చేశారు.

# కరీంనగర్‌కు యూసీఎఫ్ కింద మూడు ప్రాజెక్టులకు ఆమోదం



**కరీంనగర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మరో పెద్ద అవకాశం లభించింది. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) కింద రూ.895 కోట్ల విలువైన మూడు ప్రాజెక్టులకు కేంద్రం సూత్రప్రాయ ఆమోదం తెలిపింది.ఈ ప్రాజెక్టుల్లో పట్టణ రవాణా మెరుగుదలకు రూ.700 కోట్లు, వర్షపు నీటి కాలువల నిర్మాణం--వరద నివారణకు రూ.130 కోట్లు, ఘన వ్యర్థాల నిర్వహణకు రూ.65 కోట్ల ప్రతిపాదనలు ఉన్నాయి. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అపెక్స్ కమిటీ ఇటీవల ఢిల్లీలో సమావేశమై వీటికి ఆమోదం తెలిపింది.కేంద్రం సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా, త్వరలోనే కేంద్ర అధికారుల బృందం కరీంనగర్‌లో పర్యటించి స్థానిక అధికారులతో సమావేశం కానుంది. బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి ఫలితంగా కరీంనగర్ యూసీఎఫ్ స్కీంలో చోటు దక్కిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. గతంలో స్మార్ట్ సిటీ కింద రూ.70 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.10 కోట్లు మంజూరైన నేపథ్యంలో తాజా ఆమోదం కరీంనగర్ రూపురేఖలు మార్చే దిశగా కీలకంగా భావిస్తున్నారు. కరీంనగర్ అభివృద్ధికి కేంద్రం నుంచి వరుసగా నిధులు లభించడం స్థానిక ప్రజల్లో ఆశాజనక వాతావరణాన్ని కలిగిస్తోంది.

# కమిషనరేట్‌లో గోవుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం



**కరీంనగర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. హిందూ మత సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గోవుల అక్రమ రవాణా, గోవధపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, తెలంగాణ గోవధ నిషేధ మరియు జంతు సంరక్షణ చట్టం, 1977 ప్రకారం ఉల్లంఘనకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.కమిషనరేట్ పరిధిలో ముగ్ధంపూర్, చింతకుంట, ఆర్నకొండ, తుర్కాసినగర్, రేణికుంట, పరకాల క్రాస్ రోడ్డు వద్ద ప్రత్యేకంగా 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. రానున్న రెండు వారాల పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పటిష్ట భద్రత కొనసాగిస్తామని సీపీ తెలిపారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, అందరూ సహకరించాలని సీపీ గౌష్ ఆలం పిలుపునిచ్చారు.

# బొమ్మ శ్రీరామ్ ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలని పిలుపు




**కరీంనగర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మే 18న కరీంనగర్ జిల్లాకు మొదటిసారి విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం, ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేశారు.ఉదయం 9 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం నుండి ఇందిరా గార్డెన్స్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం ఇందిరా గార్డెన్స్‌లో సన్మాన సభ జరుగనుంది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, డా. మేడిపల్లి సత్యం, డా. కవ్వంపల్లి సత్యనారాయణ, విజయ రమణారావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, డా. సంజయ్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సత్తు మల్లేశం, పడాల రాహుల్, కర్ర రాజశేఖర్ తదితరులు హాజరుకానున్నారు.కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ పిలుపు మేరకు బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి సన్మాన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులు పిలుపునిచ్చారు.

# అభివృద్ధి పనులు ,ప్రజారోగ్యంపై అప్రమత్తత

**- కలెక్టర్ కె. హైమావతి**




**హుస్నాబాద్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజారోగ్య రక్షణకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. హుస్నాబాద్--కొత్తపల్లి నాలుగు వరసల రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన ఆమె, చెట్ల తొలగింపు, విద్యుత్ స్తంభాల మార్పిడి వేగంగా పూర్తి చేసి, నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పనులు ముగించాలని ఆదేశించారు.జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్ మాట్లాడుతూ, నీటి నిల్వలను తొలగించి దోమల నిర్మూలనపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం, చలి, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అభివృద్ధి పనుల్లో వేగం, ప్రజారోగ్యంలో ముందస్తు జాగ్రత్తలతో జిల్లా ఆరోగ్యవంతమైన ప్రాంతంగా మారుతుందని అధికారులు స్పష్టం చేశారు.

# రైస్ మిల్లర్లపై తహసీల్దార్ ఆగ్రహం



**మానకొండూర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మానకొండూర్ మండలం సదాశివపల్లి వద్ద బాలాజీ, రేవతి రైస్ మిల్లులు రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని రెండు రోజులుగా దిగుమతి చేయకపోవడంతో తహసీల్దార్ విజయ్‌కుమార్ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ సురేందర్‌తో కలిసి పరిశీలించిన ఆయన, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించబోమని హెచ్చరించారు. వెంటనే ధాన్యం దిగుమతి చేసి కొనుగోలు చేయాలని మిల్లర్లను ఆదేశించారు.రైతుల పంటకు ఇబ్బంది కలిగించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.

# బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్న గ్యాంగ్ అరెస్ట్



**కరీంనగర్ రూరల్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సామాన్యులను బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్న గ్యాంగ్‌పై కరీంనగర్ రూరల్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. క్రికెట్ ఆడేందుకు వెళ్లిన యువకుడిపై దాడి చేసి ఐఫోన్, నగదు లాక్కున్న ముగ్గురిని అరెస్ట్ చేశారు. వావిలాలపల్లి రామాలయం సమీపంలో యువకుడిని చితకబాదుతూ డబ్బులు ఇవ్వాలని బెదిరించిన దావ దర్శన్, రోహిత్ కుమార్, కొనగాని మధు అనే ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు గాలింపు జరిపి బొమ్మకల్ బైపాస్ వద్ద అరెస్ట్ చేసినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.నిందితుల వద్ద నుండి స్విఫ్ట్ డిజైర్ కారు, బాధితుడి ఐఫోన్, మరో మూడు మొబైల్ ఫోన్లు, రూ.5 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై ఇప్పటికే పలు కేసులు నమోదై ఉండగా, బెయిల్‌పై బయటకు వచ్చి నేరప్రవృత్తిని కొనసాగిస్తున్నారని పోలీసులు వెల్లడించారు.ఇకపై ఇలాంటి బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడితే పీడీ యాక్ట్ కింద జైలుకు పంపిస్తామని పోలీసులు హెచ్చరించారు.

# ప్రజలు ఎన్యుమరేటర్లకు సహకరించాలి

**- ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్**



**ఆమనగల్లు, మే 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
స్వీయ గణన చేసుకుని ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు గ్రామ ప్రజలు సహకరించాలని ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ అన్నారు. శనివారం జనగణనలో భాగంగా ఎన్యుమరేటర్లు మేడిగడ్డ తండాలోని నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ.. ఈ నెల 14 నుంచి జూన్ 9 వరకు ఇంటింటి జన గణన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు స్వప్న, సంతోషి రాథోడ్ తదితరులు ఉన్నారు.

# మిల్లర్ల అదనపు వేటుతో తీవ్ర ఆందోళనలో రైతులు





**హుస్నాబాద్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: చిగురుమామిడి మండలంలో రైస్ మిల్లర్లు 40 కిలోల బదులు 44--45 కిలోల వేటు విధిస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ట్రాక్టర్ లోడ్‌కు అదనపు వేటు కారణంగా రైతులు సీజన్ మొత్తంలో వేల రూపాయలు నష్టపోతున్నారని, రవాణా ఖర్చులు, కూలీల భారం, భోజన వ్యయాలతో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడ్డారు.స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని మిల్లర్ల అక్రమ వసూళ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో పారదర్శక తూకం విధానం అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.రైతు శ్రమకు గౌరవం కల్పించి, మిల్లర్ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అంతర్రాష్ట్ర ముఠాలపై కరీంనగర్ పోలీసుల కట్టుదిట్టమైన నిఘా



**కరీంనగర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇటీవల అంతర్రాష్ట్ర ముఠాలు బ్యాంకులు, జ్యువెలరీ షాపులు, ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకోవడంతో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.పీఎంజే జ్యువెలర్స్ ఘటనను దృష్టిలో ఉంచుకుని అన్ని సంస్థల్లో హై-రిజల్యూషన్ సీసీటీవీలు, బర్గర్ అలారాలు, శిక్షణ పొందిన సెక్యూరిటీ సిబ్బంది తప్పనిసరిగా ఉండాలని సూచించారు. నగదు, బంగారం రవాణా సమయంలో గోప్యత పాటించాలని, సిబ్బందికి పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు.ముఠాల కదలికలను అణచివేయడానికి 24 గంటల పెట్రోలింగ్, ఆకస్మిక నాకాబందీలు, వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. లాడ్జీలు, హోటళ్లు, అద్దె ఇళ్లలో కొత్తగా వలస వచ్చిన అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని చెప్పారు.ప్రజలు, వ్యాపారులు సహకరించాల్సిన అవసరం ఉందని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్ 100/112 కు సమాచారం ఇవ్వాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ఆస్తుల రక్షణలో పోలీసులు పూర్తి అంకితభావంతో పనిచేస్తున్నారని గౌష్ ఆలం స్పష్టం చేశారు.

## ఘనంగా ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే




**కరీంనగర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కళలు, సంస్కృతి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కీలకమని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఆర్ట్ క్రాఫ్ట్ మేళా, డ్రాయింగ్ పోటీలు, కళా ఉత్సవ్ వంటి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలోనూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా పలు కార్యక్రమాలు రూపొందిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆర్ట్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్, ప్రభుత్వ పాఠశాలల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే నిలిచింది.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి సర్కార్ -- సిపిఐ



**మర్రిగూడ, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలకు నిరసనగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మర్రిగూడ చౌరస్తాలో ధర్నా జరిగింది.సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ మాట్లాడుతూ, "కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతూ నడ్డి విరుస్తోంది. ఎన్నికల సమయంలో ధరలు పెంచమని చెప్పి ప్రజలను మోసం చేసి, ఎన్నికల అనంతరం విపరీతంగా పెంచుతోంది" అని విమర్శించారు.అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు ఇక్కడ తగ్గించలేదని ప్రశ్నించారు. విదేశాంగ విధానంలో వైఫల్యం, అమెరికా--ఇజ్రాయిల్ అనుకూల ధోరణి కారణంగానే దేశం ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆయన అన్నారు."పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రభావం అన్ని రంగాలపై పడుతుంది. శ్రమను నమ్ముకుని బతుకుతున్న అసంఘటిత రంగ ప్రజలు కనీస వేతనం పొందలేని పరిస్థితుల్లో జీవనోపాధి ప్రమాదంలో పడుతోంది" అని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్, జక్కల అంజయ్య, కొట్టాల సర్పంచ్ కలయిక లింగయ్య, గూని వెంకటయ్య, బాలకృష్ణ, వల్లం యాదయ్య, ఎండి నజీర్, వేముల సత్తయ్య, గుండెబోయిన శీను, రామారావు, నాటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-మంత్రి, కలెక్టర్




**నంద్యాల, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద నిర్వహించిన "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎండి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్రమైన హానులు కలుగుతున్నాయి. జిల్లాను పూర్తిస్థాయి ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ చొరవ చూపాలి" అని పిలుపునిచ్చారు."ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలి. పర్యావరణాన్ని కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందించవచ్చు" అని మంత్రి, కలెక్టర్ స్పష్టం చేశారు.

## టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బచ్చు రామకృష్ణ



**వెల్దండ, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మాజీ రాజ్యసభ సభ్యుడు, ప్రముఖ సంఘ సేవకుడు టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు శనివారం కర్నూలులోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "వెంకటేష్ 1999--2004, 2009లో ఎమ్మెల్యేగా, అలాగే మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా సేవలందించారు" అని గుర్తుచేశారు.కార్యక్రమంలో మల్లికార్జున సత్రం డైరెక్టర్ బచ్చు రామకృష్ణ, మిరియాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుంజే రేణుకను కలిసిన ఎత్తిరీ భీమ్ రాజ్

-వడ్డెర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి



**ఎల్బీనగర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఎత్తిరీ భీం రాజ్ రాష్ట్ర వడ్డెర కోపరేట్ చైర్మన్ గుంజే రేణుకను మార్యద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.
రాష్ట్రంలో వడ్డెరలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజకీయంగా సామాజికంగా ఎంతో వెనుకబాటు ఉన్నారని పలు అంశాలపై వారితో చర్చించారు. వడ్డెర సామాజిక వర్గం అభివృద్ధి కొరకై పాటుపడాలని వడ్డెర జాతిలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘ నాయకులు శ్రీధర్, ఒడ్డె ఓబన్న సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**వంగూరు, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వంగూరు మండల పరిధిలోని సర్వారెడ్డిపల్లి తండా సమీపంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, తహసీల్దార్ మురళీమోహన్ సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులు కంపెనీ కార్యకలాపాలను పరిశీలించి, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు, రంగాపూర్ సర్పంచ్ క్యామ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



**మర్రిగూడ, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని 2వ, 3వ వార్డులలో ఏళ్లుగా కొనసాగుతున్న మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ మొదటి విడతలో భాగంగా ముత్యాలమ్మ గుడి నుండి రైతు వేదిక వరకు కొత్త భూగర్భ మురుగు నీటి కాలువ నిర్మాణం పూర్తి చేయించారు.దీంతో వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వ ఉండే సమస్య తొలగి, కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. "గ్రామంలో ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా తొలగించి, మొత్తం పంచాయతీ పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను తీసుకురావడానికి కృషి చేస్తాను" అని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాలనీ వాసులు పాల్గొని సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు



**మర్రిగూడ, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ మండలంలో ఐకెపీ, పీఎసీఎస్ రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు శనివారం తనిఖీ చేశారు.కేంద్రంలో రికార్డులను పరిశీలించిన ఆయన, "ముందస్తు నైరుతి రుతుపవనాల నేపథ్యంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి. ధాన్యం ఎత్తడానికి అదనపు కూలీలను నియమించాలి" అని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకట్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్





**నంద్యాల, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను అరికట్టి ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచేందుకు పోలీసు విభాగం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అన్ని సబ్‌డివిజన్ పోలీసు అధికారులు ఆధ్వర్యంలో తెల్లవారుజామున ఆపరేషన్ వజ్రపహర్ కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల పట్టణం 2 టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని విశ్వనగర్, ఆత్మకూర్ సబ్‌డివిజన్‌లోని ముచ్చుమర్రి, కొత్తపల్లి, బ్రాహ్మణకొట్కూరు, ఆళ్లగడ్డ టౌన్ పోలీసు స్టేషన్, డోన్ సబ్‌డివిజన్ పరిధిలోని ఎన్. రాచర్ల ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమ మద్యం, సరైన ధృవపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకొని జరిమానా విధించారు. రౌడీషీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సైబర్ భద్రత, రోడ్డు ప్రమాదాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు, బాల్యవివాహాలు, కొత్త చట్టాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. "గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు" అని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112 టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.

# పోక్సో కేసులో వ్యక్తి అరెస్టు చేసి రిమాండ్



**కర్నూలు, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉమ్మడి కర్నూలు జిల్లా కోడుమూరు ప్రాంతానికి చెందిన అజయ్ కుమార్ను పోక్సో కేసులో పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై ఎర్రిస్వామి మాట్లాడుతూ, "అజయ్ కుమార్ మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేసి బలవంతంగా తీసుకువెళ్లినట్లు కుటుంబ సభ్యులు, బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాం" అని తెలిపారు. బాలికతో కలిసి హైదరాబాదులో ఉన్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి అజయ్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు.

# బుధవారం 'నో వెహికల్ డే' పాటించాలి

**- ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



**నందికొట్కూరు, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చేపట్టిన "స్వర్ణాంధ్ర – – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య బుధవారం 'నో వెహికల్ డే' పాటించాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇంధన పొదుపు లక్ష్యంతో ఎమ్మెల్యే గిత్త జయసూర్య అల్లూరు గ్రామం నుండి నందికొట్కూరు పట్టణం వరకు బైక్‌పై ప్రయాణించి, 18వ వార్డు కోటవీధిలోని ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నందికొట్కూరు నియోజకవర్గ ప్రజలు ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి పరిసరాల పరిశుభ్రత కోసం శ్రమదానం చేస్తే, భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన, సుభిక్షమైన, ఆనందకరమైన ఆంధ్ర రాష్ట్రాన్ని అందించవచ్చు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు నాయకులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్**




**నందికొట్కూరు, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉపాధి కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించి, రోజువారీ కూలీని కనీసం రూ.600గా నిర్ణయించాలని, సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని సి.పి.ఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం మిడుతూరు మండలం గుడిపాడు గ్రామంలోని కుందునది ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ, "వేసవిలో కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పనిస్థలాల్లో టెంట్లు, మంచినీళ్లు, మజ్జిగ, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి. గతంలో గడ్డపార, గంప, నీటి కోసం అదనపు చెల్లింపులు ఉండేవి, ఇప్పుడు రద్దు చేయడం వల్ల కూలీలు నష్టపోతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా చర్యలు తీసుకుంటోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గ్యారెంటీ ఉపాధిని గ్యారెంటీ లేకుండా మార్చి గ్రామీణ పేదల హక్కులను నిర్వీర్యం చేస్తున్నారు" అని ఆరోపించారు. వేసవి తీవ్రత కారణంగా వడదెబ్బలు తగులుతున్న కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, పనులకు సంబంధించిన బిల్లులు ప్రతివారం చెల్లించి పే స్లిప్పులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. "ఉపాధి కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు లింగారెడ్డి, ఎల్ల స్వామి, శ్రీనివాసులు, బిచ్చన్న, చిన్న లక్ష్మన్న, కే. వెంకటేశ్వర్లు, కే. జ్యోతి, డి. ఈశ్వరమ్మ, రాధమ్మ, కే. రమణమ్మ, పి. లక్ష్మీదేవి, కృష్ణవేణి, వరలక్ష్మి, ఊసనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శని జయంతి, అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు



**ఫరూఖ్‌నగర్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శని జయంతి, వైశాఖ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని నంది వడ్డేమాన్ గ్రామంలోని ప్రసిద్ధ శనీశ్వరాలయం, శివాలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజల్లో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గందే సురేష్, మండల అధ్యక్షుడు ఎల్కుర్తి నారాయణ, మాజీ అధ్యక్షుడు అనుమరీ మురళీధర్, సామాజిక కార్యకర్త నీల రవీందర్ పాల్గొని స్వామివారికి అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకులు, యోగా గురువు గవ్వయ్య పంతులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. "శని జయంతి, అమావాస్య ఒకే రోజు రావడం విశిష్టమైనది. ప్రజలందరికీ శని దోషాలు తొలగి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరాలని" నాయకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శనీశ్వరస్వామి, పరమశివుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# వాదం బలపడితేనే వాటా దక్కుతుంది ...

**-బీసీ ప్రభంజనం నేతలు ఉప్పు సత్యనారాయణ, కిషన్, వెంకన్నలతో జాజుల శ్రీనివాస్ గౌడ్ ...**



**ఎల్బీనగర్, మే 16(నీలగిరి ఎక్స్ ప్రెస్):** బీసీ వాదం బలపడితే జనాభా ప్రాతిపదికన బీసీలకు వాట దక్కుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం బీసీ ప్రభంజనం సభ సభ్యులతో ఆయన మాట్లాడుతూ మే 24 న ఎల్బీనగర్ లో జరిగే బీసీ ప్రభంజనం సభకు రాజకీయాలకు అతీతంగా బీసీలు కదిలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీ వాదానికి మద్దతుగా ఎల్బీనగర్ ఎస్ కె గార్డెన్స్ లో మే 24 న ఆదివారం ఉదయం పది గంటలకు బీసీ ప్రభంజనం సభ జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఎల్బీనగర్ కేంద్రంగా ఎన్నో సామాజిక ఉద్యమాలకు కేంద్రంగా ఉందని రాజకీయ చైతన్యం అధికంగా ఉండే ఎల్బీనగర్ లో బీసీ ప్రభంజనం జరగడం చారిత్రాత్మకంగా నిలిచి పోతుంది అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో బీసీ ముద్దు బిడ్డలు శ్రీకాంత్ చారి, సిరిపురం యాదయ్యలు ప్రాణ త్యాగం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీసీ బిడ్డలు శ్రీకాంత్ చారి, సిరిపురం యాదయ్యల బలిదానాల కారణంగా యావత్ తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడిందని ఆయన వివరించారు. బీసిలు కులాలు ఉప కులాలుగా చీలిపోకుండా బీసీలు అంతా ఒక్క తాటి పైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. జనాభాలో సుమారు అరవై శాతం నుంచి డెబ్బై శాతం ఉన్న బీసీలకు కూడా చట్టసభల్లో ఆరు శాతం కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీలకు మాదిరిగా బీసీలకు కూడా చట్టసభల్లో రిజర్వుడు స్థానాలు కేటాయించాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ను కలిసిన బీసీ ప్రభంజనం కన్వీనర్ ఉప్పు సత్యనారాయణ, బీసీ ప్రభంజనం సమన్వయకర్త టియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకులు జాల కిషన్ లు బీసీ ప్రభంజనం సభకు రావాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ ను ఆహ్వానించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ ను కలిసిన వారిలో బీసీ ప్రభంజనం నాయకులతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ జెఏసి కన్వీనర్ తెలంగాణ వెంకన్న కూడా ఉన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ బిఆర్ఎస్ ధర్నా



**వెల్దండ, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట రామిరెడ్డి ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా ధర్నా చేపట్టారు. హైదరాబాద్--శ్రీశైలం జాతీయ రహదారిపై జరిగిన ఈ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, "కాంగ్రెస్--బిజెపి చీకటి ఒప్పందం కుదుర్చుకొని బలహీన వర్గాలను మభ్యపెడుతూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చాయి. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారు" అని విమర్శించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ బడుగు వర్గాల అణచివేత విధానాలను అవలంబిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో స్థానిక ఎస్సై యుగంధర్ రెడ్డి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారురాలు, కల్వకుర్తి మాజీ మార్కెట్ చైర్మన్ డాక్టర్ విజిత రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ లింగం, మాజీ సర్పంచ్ అరుణ ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, యువ నాయకుడు జంగిలి ఆనంద్, పోలే అశోక్, జంగిలి ప్రవీణ్, టైలర్ వెంకటయ్య, తుంగ శీను, వార్డ్ సభ్యులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు



**ఆమనగల్లు, మే 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి లు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సంతోషంగా ఉండాలని వేడుకున్నాట్టు తెలిపారు.

# పేదల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్ఎఫ్

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు, మే 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల్ లకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని నిరుపేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తూ రూపాయి ఖర్చు లేకుండా ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో సీఎం సహాయనిధికి సీఎం రేవంత్ అధిక నిధులు కేటాయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తల్లోజు రామకృష్ణ, సూదిని శ్రీనివాస్ రెడ్డి, సీత పెద్దయ్య, డైరెక్టర్ జెల్ల రమేష్ గౌడ్, జంగయ్య, జగన్, వెంకటేష్ యాదవ్, బాలు నాయక్ తదితరులు ఉన్నారు.

# విద్యా వారోత్సవాల్లో ఆకట్టుకున్న 'వివేక విద్యా భారతి' విద్యార్థులు




**ఆమనగల్లు, మే 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 నుంచి 17 వరకు రంగారెడ్డి జిల్లాలో విద్య వారోత్సవాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం జిల్లెలగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం, హస్తకళలు, నృత్యం, సంగీతం, సాంస్కృతిక పోటీల్లో ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని వివేక విద్యా భారతి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డీఈవో సుశీంద్రరావు హాజరై విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు, కళలు, చేతి వృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని డీఈవో సుశీంద్రరావు సూచించారు. కార్యక్రమంలో అమనగల్లు, మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల ఎంఈఓ లు పాండు, సర్దార్ నాయక్, జంప్ల నాయక్, నిర్మల మరియు వివేక విద్యా భారతి పాఠశాల కరెస్పాండెంట్ గోలీ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ మహమూద్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రో ధరల పెంపుపై ఆటోను తాడుతో లాగి వినూత్న నిరసన



**ఆమనగల్లు, మే 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై యూత్ కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇందన ధరల పెంపును నిరసిస్తూ, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం కడ్తాల్ హైద్రాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోస్ రవి ఆధ్వర్యంలో ఆటోను తాడుతో లాగి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు క్యామ రాజేష్, అభినవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ మాట్లాడుతూ.. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ధరలు పెంచాయని ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ లేకుండా పెట్రోలియం కంపెనీలు ఎన్నడైనా రేట్లు పెంచాయా అని ప్రశ్నించారు. పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడం వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడిపై భారం పడే అవకాశం ఉందని తెలిపారు. తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభినవ్ రెడ్డి, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, మండల ఉపాధ్యక్షులు వినోద్ నాయక్, వార్డు సభ్యులు భానుకిరణ్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్, ముద్వీన్ గ్రామ అధ్యక్షుడు జగన్, నాయకులు మూడ రవి, చెగురి మహేష్, రమేష్, శ్రీకాంత్, గంజి చంద్రశేఖర్, కందికంటి ప్రవీణ్ గౌడ్, బోసు మహేష్, సాయి గౌడ్, ఆకాష్ గౌడ్, శ్రీను, లక్ష్మణ్, సేవ్యా, నరేష్, భాస్కర్, శివ, మహేష్, కుమార్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి

-తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, మే 16 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** : దేశవ్యాప్తంగా శుక్రవారం నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు లీటర్ పై రూ. 3 రూపాయలు పెంచడం అత్యంత దారుణమని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ 16వ వార్డు తట్టి అన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న తరుణంలో తిరిగి ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ పై లీటరుకు మూడు రూపాయలు అదనంగా పెంచి, కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరిచిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం కారణంగా



అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరుగుతున్న రాబోయే రోజుల్లో దేశంలో పెట్రోల్, డీజల్ ధరలు ఏమాత్రం పెంచబోమని ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రధాన నరేంద్రమోడీ మాట ఇచ్చారని, మరి ఇప్పుడు ఓట్ల కోసం కల్లబొల్లి కబుర్లు చెప్పి ఎన్నికల ముగిసి మూడు వారాలైనా కాకనే ఒక్కసారిగా పెట్రోల్ డీజిల్ పై అధిక ధరలు పెంచి దేశ ప్రజలను మోసగించడం తగదన్నారు. పెట్రోల్, డీజిల్ పెరగటం వల్ల నిత్యవసర సరుకులు కూడా పెరిగే అవకాశం ఉందని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచడం వల్ల సామాన్య ప్రజలు నానా ఇబ్బందులూ పడుతున్నారని వాపోయారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెంచి, సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు.

# మహిళల భద్రత మన బాధ్యత

- సీఐ సుబ్రహ్మణ్యం






**నందికొట్కూరు, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఆత్మకూర్ డీఎస్పీ ఆర్.ఆర్. నాయక్ సూచనలతో నందికొట్కూరు పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో మహిళల చట్టాలపై 'శక్తి యాప్' అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ, "మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్నపిల్లలపై నేరాలు, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, కొత్త చట్టాలపై అవగాహన తప్పనిసరి" అని పేర్కొన్నారు. ప్రతి మహిళా తమ స్మార్ట్‌ఫోన్‌లో 'శక్తి యాప్' డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఆపద సమయంలో అది రక్షణ కవచంలా పనిచేస్తుందని వివరించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాలికల ఆరోగ్యానికి తీవ్ర హానికరమని హెచ్చరించారు. ఆపదలో ఉన్నప్పుడు 100, 112 టోల్‌ఫ్రీ నంబర్లకు లేదా లిశక్తి యాప్ నంబరు 7993485111లకు కాల్ చేసి తక్షణ సహాయం పొందాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా వ్యక్తిగత నియంత్రణ అవసరమని, తెలియని లింకులు, సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మోసపూరిత కాల్స్ వస్తే వెంటనే గుర్తించి 1930 నంబరుకు కాల్ చేయాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్, జిల్లా సైబర్ క్రైమ్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎంఎం ప్రమీలమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆశీర్వాదమ్మ, హెల్త్ సూపర్వైజర్ సుబ్బారావు, మండల పొదుపు మహిళలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 'పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి'

-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా

**ఆమనగల్లు, మే 16 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో పెంచిన ధరలను నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ అధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యాట నర్సింహా మాట్లాడుతూ.. పొదుపు చర్యలు పాటించాలని చెపుతూనే కేంద్ర ప్రభుత్వం గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను పెంచిందని చెప్పారు. నల్లధనాన్ని వెలికితీసి



పేదలకు పంచుతామని, ఏటా భారీగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని, తదితర అనేక హామీలతో అధికారంలోకి వచ్చి తదనంతరం ప్రజలను విస్మరించడం సిగ్గు చేటన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు లబ్ది చేకూర్చేలా ప్రజలపై భారాలు మోపుతోందని ధ్వజమెత్తారు. ధరలు పెంపుతో 70 శాతం మంది పేదలు మరింత దారిద్ర్యంలోకి నెట్టబడుతున్నారని తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. వెంటనే గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధర్నాలు, రాస్తారోకోలు తప్పని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, సీనియర్ నాయకులు పర్వతాలు, శివలింగం, కాలే మల్లయ్య, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంగలి ప్రసాద్, అబ్దుల్ అలీమ్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, విజయ్ నాయక్, దేవరశెట్టి మహేష్, శేఖర్ రెడ్డి, శ్రీను నాయక్, కొండల్ రెడ్డి, కుమార్ గౌడ్, రాజేందర్ నాయక్, శివ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 20న దేశవ్యాప్తంగా

# మెడికల్ షాపుల సమ్మె

**మహబూబాబాద్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేశవ్యాప్తంగా ఈ నెల 20వ తేదీన మెడికల్ షాపులు ఒకరోజు సమ్మె నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రకటించింది. మహబూబాబాద్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి మెమోరాండం అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడు పేరాల సంపత్ రావు మాట్లాడుతూ, "ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న ఔషధ విక్రయాలను నియంత్రించాలి. నకిలీ, మోసపూరిత మందుల విక్రయాలను అరికట్టాలి. భారీ డిస్కౌంట్ల పేరుతో ఆన్‌లైన్ సంస్థలు పేద, మధ్యతరగతి ప్రజలను





మోసం చేస్తున్నాయి. అర్హత కలిగిన ఫార్మసిస్టుల పర్యవేక్షణ లేకుండా మందుల విక్రయం జరగడం ప్రజారోగ్యానికి ప్రమాదకరం" అని పేర్కొన్నారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపులు పాల్గొంటున్నాయని, అత్యవసర సేవలకు మాత్రం ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు. ప్రజలు అవసరమైన మందులను ముందుగానే కొనుగోలు చేసుకోవాలని మెడికల్ షాప్ యాజమాన్యాలు సూచించాయి. ఈ కార్యక్రమంలో సోమా పురుషోత్తం, బెజుగం రాజు, రంగారెడ్డి, రామకృష్ణారావు, మురళి, రవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఉద్రిక్తత -- కేంద్రీయ విద్యాలయం కోసం బీజేపీ నిరసన




**జగిత్యాల, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయం స్థల కేటాయింపుపై బీజేపీ ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. తహసీల్ చౌరస్తా వద్ద బీజేపీ ఇన్‌చార్జి డాక్టర్ భోగ శ్రావణి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టగా, పోలీసులు భారీగా మోహరించి నిరసనకారులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో శ్రావణితో పాటు పలువురు కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకెళ్లారు. మహిళా నాయకురాలిని ఈడ్చుకెళ్లడం బీజేపీ శ్రేణుల్లో ఆగ్రహానికి దారితీసింది. తోపులాటలో శ్రావణికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం. ధర్మదీక్షకు అనుమతి నిరాకరించడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని శ్రావణి విమర్శించారు. కేంద్రీయ విద్యాలయం కోసం పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ ఘటనతో జగిత్యాలలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కి, కేంద్రీయ విద్యాలయం అంశం ప్రధాన చర్చగా మారింది.

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ చిత్రా మిశ్రా




**జమ్మికుంట, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, కొనుగోళ్లు వేగవంతంగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన మక్కల బస్తాలను వెంటనే గోదాంలకు తరలించి భద్రపరచాలని సూచించారు. గోదాంలో నిల్వ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి బస్తా సురక్షితంగా భద్రపరచాలని స్పష్టం చేశారు. రైతుల కష్టం పంట రూపంలో వస్తుందని, కొనుగోళ్లలో నిర్లక్ష్యం ప్రదర్శించరాదని కలెక్టర్ హెచ్చరించారు. కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియను సమన్వయంతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా మక్కల కొనుగోళ్లు వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు.

## జిల్లా టీఎన్జీవో అధ్యక్షునిగా ఎన్నికైన బొంకురి శంకర్కు ఘన సన్మానం



**పెద్దపల్లి, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షునిగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన బొంకురి శంకర్, ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు కలవల మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శంకర్, సందీప్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సామాజిక రచయిత డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, రజక పట్టణ అధ్యక్షుడు రామ్మూర్తి, మార్బుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కలపెల్లి రవి, బొంకురి శ్రీధర్, రాకేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. టీఎన్జీవో అధ్యక్షునిగా వరుసగా నాలుగోసారి ఎన్నికైన శంకర్‌కు ఘన సన్మానం లభించింది.

### మెయిన్ రోడ్ విస్తరణపై వ్యక్తమవుతున్న సందేహాలు



**పెద్దపల్లి, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా కేంద్రంలోని మెయిన్ రోడ్ విస్తరణపై ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. చిరు వ్యాపారుల టెలలు తొలగిస్తూనే బడా వ్యాపారులను వదిలేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామపంచాయతీగా ఉన్నప్పటి నుంచి నగర పంచాయతీ, ఇప్పుడు జిల్లా కేంద్రం అయినా రోడ్డు విస్తరణలో మార్పు లేకపోవడం ప్రజలను ఆలోచనలో పడేసింది. ఇరుకు రహదారుల కారణంగా వాహనదారులు ప్రతిరోజూ గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రం కావడంతో రాకపోకలు పెరిగి రోడ్డు మరింత ఇరుకుగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది నాయకులు, వ్యాపారులకు అనుకూలంగా విస్తరణను అడ్డుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మెజార్టీ కౌన్సిలర్లు 80 ఫీట్లు విస్తరణకే మద్దతు ఇస్తున్నారని సమాచారం. మున్సిపల్ అధికారులు విస్తరణ ఎన్ని ఫీట్లు చేస్తారో స్పష్టతనిస్తే సమస్య సద్దుమనుగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. చిరు వ్యాపారులకు నష్టం, బడా వ్యాపారులకు మినహాయింపు అనే విధానం ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోంది.

# శని జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు



భవాని రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఎలిగేడు, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శని జయంతి పురస్కరించుకుని, శనివారం అమావాస్య తిథితో కలసి రావడం వల్ల ఏర్పడిన మహాయోగం సందర్భంగా ఎలిగేడు మండల కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు నువ్వుల నూనెతో శని భగవానుడికి అభిషేకాలు చేసి, ఏలినాటి శని, అష్టమ, అర్ధాష్టమ శని దోషాలు తొలగుతాయని విశ్వాసంతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నాగేంద్ర, స్థానిక గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొని శ్రద్ధాభక్తులతో పూజలు చేశారు.

## ఎస్బీఐ భీమా చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ అమర్ నాయక్

**ఎలిగేడు, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన తొంటి లింగవ్వ ఇటీవల మృతి చెందడంతో, ఆమె కుటుంబానికి ప్రధానమంత్రి భీమా సురక్ష యోజన కింద రూ.2 లక్షల ఇన్సూరెన్స్ క్లైమ్ చెక్కును శనివారం ఎలిగేడు ఎస్బీఐ బ్యాంకు ఆవరణలో బ్యాంకు మేనేజర్ అమర్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. తొంటి లింగవ్వ రూ.430తో ఈ ఇన్సూరెన్స్ పాలసీ చేయించుకున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ అమర్ నాయక్ మాట్లాడుతూ, "ప్రతి ఖాతాదారు ప్రధానమంత్రి భీమా సురక్ష యోజనలో చేరి కుటుంబ భద్రతను పొందాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అకౌంటెంట్ అనూష, పెద్ది కుమార్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ట్రాఫిక్ నియంత్రణే ధ్యేయం

### -- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పట్టణ అభివృద్ధి, ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనడమే లక్ష్యంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. మున్సిపల్, పోలీస్ శాఖల ఉన్నతాధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, రహదారుల విస్తరణ, పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ మళ్లింపులపై కీలక సూచనలు చేశారు. వ్యాపారస్తులు, దుకాణదారులతో మాట్లాడుతూ, "ఫుట్‌పాత్‌లపై వాహనాలు నిలపకూడదు. కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు ఉంచాలి. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలిపితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. సాగర్ రోడ్డులో నిర్మిస్తున్న సెంట్రల్ డివైడర్ల పనులను ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించి, పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం అత్యవసర ప్రాంతాల్లో శాస్త్రీయ యూటర్న్‌లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. "పట్టణాన్ని అందంగా, ట్రాఫిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, వ్యాపార సముదాయాలు పూర్తి స్థాయిలో సహకరించాలి" అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ డ్రైవ్‌లో మున్సిపల్ చైర్మన్ సుధా బాలు, వైస్ చైర్మన్ శిరీష నవీన్, కమిషనర్ శ్రీనివాస్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, స్థానిక సీఐలు, ఎస్సైలు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల పెంపుపై కలెక్టర్ దృష్టి



**నందికొట్కూరు, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలని కలెక్టర్ జి. రాజకుమారి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఫస్ట్ క్లాస్‌కు అర్హులైన 14,248 మందిలో 7,615 మంది మాత్రమే చేరారని, ఇది 53.41% శాతమేనని అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే వారంలో కనీసం 10 వేల అడ్మిషన్లు పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా పనిచేయాలని, ప్రభుత్వ--ప్రైవేట్ పాఠశాలలను తరచూ తనిఖీ చేసి మౌలిక వసతులు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.

## ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే విజయరమణరావు హామీ




**పెద్దపల్లి, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వ్యవసాయ మార్కెట్‌లో వరి, మక్కల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు రైతులకు ధైర్యం చెప్పారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎలాంటి కటింగ్ లేకుండా వరి కొనుగోలు జరుగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటికే 60 శాతం వరి కొనుగోలు పూర్తయిందని, మిగిలిన 40 శాతం 15 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. మక్కల రైతులు కూడా అధైర్యపడవద్దని, 11 కేంద్రాల్లో కొనుగోలు జరుగుతోందని, మద్దతు ధర రూ.2400 అందిస్తామని చెప్పారు. రైతు రాజ్యం నడుస్తున్న పెద్దపల్లిలో ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే విజయరమణరావు ధైర్యం చెప్పారు.

## వడ్ల కొనుగోళ్లపై రైతుల రాస్తారోకో



**పెద్దపల్లి, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఓదెల మండలం కనగర్తి గ్రామంలో వడ్ల కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రంలో వడ్లు పోసి రోజులు తరబడి ఎదురుచూస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపించారు. కాంటాలు లేకపోవడం, భారదానా అందించకపోవడం, లారీలు సమయానికి రాకపోవడంతో కొనుగోలు ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందని తెలిపారు. ఎండలో వడ్లు ఎండిపోతూ నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పలు రోజులుగా అధికారులకు వివరించినా చర్యలు తీసుకోకపోవడంతో నిరసనగా రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాంటాలు ఏర్పాటు చేసి, లారీలు అందుబాటులో ఉంచి కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వడ్ల కొనుగోళ్లలో జాప్యం రైతుల ఆగ్రహానికి దారితీసింది.

## ఈగలపెంటలో చిన్నారి మృతి -- సూపర్వైజర్ అరెస్ట్



**అమ్రాబాద్, మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమ్రాబాద్ మండలం ఈగలపెంటలో దారుణ ఘటన చోటుచేసుకుంది. పాత భవనం పై నిద్రిస్తు ఉన్న ఐదేళ్ల అరుషి మాణిక్ పూరి కిందపడి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదాన్ని దాచిపెట్టేందుకు ప్రయత్నించిన సూపర్వైజర్ చిన్నారి మృతదేహాన్ని సంచిలో పెట్టి బస్సులో తరలించేందుకు ప్రయత్నించగా స్థానికులు పట్టుకున్నారు. సంచిని తనిఖీ చేసిన ప్రజలు చిన్నారి మృతదేహం బయటపడటంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. స్థానికులు వెంటనే సూపర్వైజర్‌ను అదుపులోకి తీసుకుని అమ్రాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. చిన్నారి మృతదేహాన్ని దాచిపెట్టే ప్రయత్నం ప్రజలను కలచివేసింది.

## కృత్రిమ మేధస్సు పై అవగాహన కార్యక్రమం




**ఆమనగల్, మే 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆమనగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేధస్సు (ఏఐ) మరియు భవిష్యత్ అవకాశాలు పై అవగాహన కార్యక్రమం జరిగింది. వనరుల వ్యక్తి ఏఐ ప్రాథమిక అంశాలు, ఉపాధి అవకాశాలు, పరిశోధనలో వినియోగం వివరించారు. వైద్య, బ్యాంకింగ్, వ్యవసాయం, విద్య, పరిశ్రమలలో ఏఐ మార్పులు తీసుకొస్తుందని, విద్యార్థులు డిజిటల్ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. "ఏఐ ను నైతికంగా వినియోగించాలి. ప్రాజెక్ట్ పనులు, డేటా విశ్లేషణ, సమస్యల పరిష్కారంలో ఇది ఉపయోగకరం" అని హరీష్ అన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీపాద శర్వాణి, లెక్చరర్లు నవనీత, శ్రీవాణి, గోపాల్ రాజు, హరీష్ పాల్గొన్నారు.

# నీలగిరి - సాహితీ సంగమం - 5

## శీర్షిక-అమ్మ

తే.గీ.
కనులకగుపించు దైవమై క్రాలు మాత
సర్వవేళల రక్షించు సాధుచరిత
బాల్యముననుండి నిను సాకు భద్రమూర్తి
నిత్యమును స్మరింపవలెను నెగడు శుభము

ఆ.వె.
అమ్మ ప్రేమ కంటె నధికమేదియులేదు
దైవమైన కోరె తల్లిప్రేమ
అమృతముండె గాని యమ్మయె లేదని
గర్భవాసమందె కడకు సురలు.

ఆ.వె.
మాటలందు హితము మర్యాదనేజూపు
జూపులందు సతము సూనృతమును
కన్న వారికొరకు కష్టాలు భరియించు
త్యాగమూర్తి అమ్మ ధన్యజీవి.

అవధానిని.గాయత్రీదేవి

## సమస్యాపూరణలు

1
కల్లలాడువాడు ఘనుడు భువిని

ఆటవెలది
పెద్దలన్నమాట పెడచెవి పెట్టుచు
మోరుదోపువలెను తిరుగుకుంటు
కానిపనులు చేసి హాని చేయునతడు
"కల్లలాడువాడు ఘనుడు భువిని"

2
వాణిని తిరస్కరించెడివాడె బుధుడు

తేటగీతి
ఆధునికమున జూడగా నాదరణగ
లోకమందున నేడును లోకులంత
తమను తామును మరచియు వాడెడు - చర-
"వాణిని తిరస్కరించెడివాడె బుధుడు"

3
పాలిచ్చును దున్నపోతు ప్రజ లందరికిన్

కందం

బాలకునికి తల్లిచ్చును
కాలము గడుపుచు తిరిగెడి ఖలుడెవడయ్యా
పాలన నిత్తురు సుఖముగ
"పాలిచ్చును , దున్నపోతు , ప్రజలందరికిన్"

విజయప్రసాద్ నలుమాసు
కరీంనగర్

1.
చెట్లు నరుకుతూ చేస్తున్నాం తప్పు
భావితరాలకు కలిగిస్తుంది ముప్పు
ఇప్పటికైనా కలగాలి కను విప్పు
మొక్కలు నాటి పొందవచ్చు భూమాత మెప్పు

2.
..
ఇంటిముందు ముచ్చటగా ఉండును ముగ్గు
పూర్వం చిన్న పిల్లలకు పెట్టేవారు ఉగ్గు
చలి నుండి రక్షణకు కావాలి రగ్గు
సాధారణం అయింది వేయడం పెగ్గు
3
ప్రతి ఊరిలో ఉండాలి ఉద్యాన వనం
వనములను శ్రద్ధగా పెంచాలి మనం
అదే ప్రకృతి మనకిచ్చిన సహజ ధనం
వనాలుంటే వెళ్తారు తప్పక జనం
4.
అతి శీతల పానీయాలు త్రాగిన వచ్చును జబ్బు
సహజ సౌందర్యమునకు ఏ వస్త్రమైనా అబ్బు
కులం కుటుంబం వదిలేరు
ఆర్జించగా డబ్బు
విడిచిపెట్టు స్వార్థం అహంకారం అనే మబ్బు

డా జి భవానీ కృష్ణ మూర్తి
హైదరాబాద్

## శీర్షిక: చాటువులు

ఉ.
చేయగ లేక పోయినను, చేతికి చిక్కక దక్కకుండినన్
దాయికి రాని గమ్యమును, ధైర్యము చేయగ లేని దుర్గతిన్
వ్రాయగ లేని కావ్యమును, వాసిని పొందగ లేనవస్థయున్
హాయిగ నుండనీవు మరి, యారట పెట్టుచు తొల్చు చుండులే.

చ.
కలివిడి లేని కాపురము కమ్మగ నుండని వంటకంబునున్
ఫలితము లేని కష్టమును పండుగ యైనను లేని సందడిన్
పిలిచిన రాని చుట్టమును ప్రేమలు జూపని స్నేహ ముండినన్
తలపగ నుండ రాదు తమ దారిని తాముగ సాగి పోవలెన్

సత్యనారాయణ బొలిశెట్టి,
హైదరాబాద్

## శీర్షిక.వినాయకుడు

తే.గీ.
మొదటి పర్వముగానిల ముదముతోడ
గణపతికి పూజ సల్పుచు ఘనముమీర
జరుపు కొనును తెలుగునాట మురిసి ప్రజలు
విఘ్నములను తొలగజేయ వేడుకొంద్రు

తే.గీ.
భక్తి తో తండ్రి యానగ ప్రమదతతికి
నాయకుడయి లోకమునకు నయము జూపు
మూషికమునెక్కి సుముఖుడు పుడమి జనుల
విఘ్నములు పారద్రోలగ వెతలుదీర్చు.

గణపతికి పూజసల్పగ గలుగుశాంతి
చిత్తు నొసగును ప్రీతితో చిత్తమందు
నరులు నూత్న కార్యములకు నాందిపలుకు
జయమునిడు గణనాధుడు జగతి యందు.

మాతా గంగాభవాని శాంకరీ దేవి,
చెన్నై.

## శీర్షిక... బంగారు భవిత

ఆటవెలది

బాలలంత గూడ బంగారు బాటన
నడువవలయు మంచి నడత గల్గి
విద్య నేర్చి గొప్ప విశ్వజ్ఞానమునొంది
ప్రగతి జూపవలయు జగతికెపుడు!

తల్లిదండ్రులందు దయను మరచి వారు
దారి తప్పి నడువ ధరణిలోన
కన్నవారి బ్రతుకు కన్నీటిసంద్రమౌ
తప్పు నడతనెపుడు మెప్పు గాదు!

విద్యవలన నేర్చు విలువులనెపుడును
నిలుపుకున్న మనిషి వెలుగులీను
మంచి చెడుల తెలిసి మహినందు కీర్తినే
యొడసి పట్టవలయు నోర్మి జూపి!

కొంటికర్ల లలిత
ఊరు..ధర్మపురి.

## -: మంచి మాటలు :-

మత్త కోకిల:-
1
ఎన్ని విద్యలు నేర్చి యున్నను ఎన్ని భాషలు నేర్చినా
మిన్న యైనటి మాతృభాషను మర్వజాలకు మెప్పుడున్
కన్న తల్లికి కన్న తండ్రికి కాపుగానెపుడుండుమోయ్
ఉన్న ఊరికి సాయమీయుచు ఉన్నతమ్ముగ నుండుమోయ్.
2
మానవత్వమ్మున్ వీడబోకుము మంచి తత్వమునెంచుకో
దానవత్వము నుండనీయకు దానతత్వము పెంచుకో
నేను నేనని ముందు కేగినన్ నీవు నేను మనమ్మనుకో
తాను తానని ముందురాగను తాను నీవని కల్సిపో.
3
ఏది ఎక్కువ యేది తక్కువ యెంచి చూడకుమెన్నడున్
నీది నీకయి వచ్చుచుండును నిన్ను వీడక యెప్పుడున్
లేదు లేదని వెంట వెళ్ళినన్ లేషమాత్రము దక్కదోయ్
సాదుసంతుల మంచి మాటలు సాకుచుండుచునుండుమోయ్.

కశోర్ఝుల నాగేశ్వర్ శర్మ,
ధర్మపురి.

## మాతృ వేదన

ద్విపద

పురిటినొప్పుల బాధ పుడమిన పడుచు
భరియించుచు తనదు ప్రసవ వేదనను
జనని పిల్లలకును జనన మందించి
తన రక్తమును మార్చి స్తన్యము జేసి
ఘనముగ వారిని కని, పెంచు నామె
మనమందు రోయక మలినము లెత్తి..

కలసి వచ్చెదరని కడతేరు వేళ
తలచు తల్లిని సంతు తరిమి వేయగను
వేచి జూచుచు పోవు వేదనెపుడని
కాచుకొనెను వేగ కాటి కేగగను
దరిని జూపమనుచు దైవము నడుగ
మరణ మొసగి తీర్చె మాతృ వేదనను

మరింగంటి శ్రీనివాస్
హైదరాబాద్

## అమ్మ

అమ్మ.. ఓ త్యాగాల కావ్యం!
నా ఊపిరి కోసం తన ఊపిరిని పణంగా పెట్టింది..
నా చిరునవ్వు కోసం తన సుఖాలన్నీ వదులుకుంది..
నేను ఏడిస్తే తన కళ్ళు చెమర్చుతాయి..
నేను నవ్వితే తన లోకమే వెలిగిపోతుంది!
రక్తాన్ని పాలుగా మార్చి నా ఆకలి తీర్చింది..
తాను తడిసి నాకు నీడను ఇచ్చింది..
దేవుడు ప్రతి ఇంటికీ రాలేకే..
అమ్మను పంపి మనల్ని దీవించాడు!
అమ్మంటే కేవలం ఒక పిలుపు కాదు..
అనంతమైన మమకారాల నిధి..
కోటి జన్మలెత్తినా తీరని రుణం..
అమ్మ పాదాల చెంతే నాకు స్వర్గం!

శివ రుద్రసముద్రం
నారాయణపేట

## వారాహి అమ్మవారి కీర్తన

పల్లవి:- కాశీపురాదీశ్వరీ వారాహి
కరుణించు జగదీశ్వరీ //2//
సప్త మాతృక తల్లి సర్వేశ్వరీ
శక్తి స్వరూపిణి శరణంటిమి తల్లి !

కాశీపురాదీశ్వరీ

చ:- ధర్మరక్షణ జేయ దానవులనుజంపి
శత్రు సంహారము శరవేగమున జేసి//2//
దేవతల మొరవిని ధరణినిగ్గ్నచిన
వారాహి తల్లి వందనమమ్మ!

కాశీపురాదీశ్వరీ

చ:- రాత్రివేళలయందు తాంత్రిక పూజలు గొని
భక్తజనులను బ్రోచి భవములన్నియు బాపి//2//
వరాహ రూపమున వాత్సల్యంతో తల్లి
దివ్య దర్శనమిస్తూ ధిషణిలో నిలిచిన !

కాశీపురాదీశ్వరీ

చ:- ఆషాఢమాసాన అమ్మను సేవించి
నవరాత్రులు తల్లి నామస్మరణచేసి//2//
అఖిలాండేశ్వరిని ఆరాధించిన
సకల సంపదలు ఇచ్చే సమతామూర్తీ !

పుల్లూరి నాగేశ్వర్‌లి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## కార్మిక దినోత్సవం

సీ!!

కూలిన గోడలు కాలిన కడుపులు
పోరుజేసిన రోజు కోరివచ్చె!!
పెద్దలు వేసిన ముద్దలనెదిరించు
విప్లవ దినమిది వేగుచుక్క!
దండిదోపిడి గాళ్ళ దౌర్జన్యమణచియు
స్వేదజీవులు పొందె స్వేచ్ఛనేడు!
పదునాల్గు గంటల పనిదినమ్ములు దించి
యెనిమిది గంటలన్ నెన్నుకొనిరి!

తే!!గీ!!

ప్రగతి బాటలు వేసిన బాటసారి
సంఘటిత శక్తి జూపిన సంఘజీవి
సామ్యవాదజాడలెరుగు సమరశీలి
బానిసత్వము త్రుంచిన బడుగుజీవి!!

గడ్డం కృష్ణారెడ్డి.రేపాల సూర్యాపేట!!

## ఆటవెలది.. పద్యాలు

ఆలి చేయు వంట యాకలి తీర్చగా
పూటకుల్ల నింటి బువ్వ యేల
ఆలిచేతి బువ్వ యమృతమేయగు
పూట కుళ్ళ బువ్వ పూడ్చి పెట్టు

అమ్మ జన్మ నిచ్చి యనురాగమందించు
కంటిరెప్ప వోలె కాంచుమనకు
వసుధ లోన మనకు వరములే నొసుగును
వరములిచ్చు తల్లి వందనమ్ము

సుమల లతలు పాకు సుందరంగాపైకి
పూలు పూయు చుండు మాల కొరకు
పూలమాల తోటి పులకించు ఇల్లాలు
ఇంటిలోని యాలి కంటి పాప

జాధవ్ పుండలిక్ రావు పాటిల్

## 182 కోట్ల ఖరీదైన
# జిహాదీ డ్రగ్ స్వాధీనం

- కేంద్ర మంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. దేశంలో తొలిసారి జిహాదీ డ్రగ్ ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ నార్కోటిక్స్ ట్రాఫిక్కింగ్ బృందంపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. కాప్టగాన్ అనే ఆ డ్రగ్ విలువ మార్కెట్లో సుమారు 182 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. డ్రగ్స్ పట్టివేతకు ఆపరేషన్ రేజ్‌పిల్ అనే కోడ్ నేమ్ పెట్టారు. డ్రగ్ ట్రాఫిక్కింగ్‌కు పాల్పడిన విదేశీ వ్యక్తిని అరెస్టు చేశారు. ఆ కన్‌సైన్మెంట్ ను పశ్చిమాసియా దేశాలకు తరలిస్తున్నారు. ఇండియాను ట్రాన్సిట్ మార్గంలో వాడేందుకు ప్రయత్నించారు.అమిత్ షా తన ఎక్స్ అకౌంట్‌లో ఈ విషయాన్ని చెప్పారు. డ్రగ్ ఫ్రీ ఇండియా కావలన్న లక్ష్యంతో మోదీ సర్కారు పనిచేస్తోందని, దానిలో భాగంగానే అరెస్టులు జరిగినట్లు వెల్లడించారు. ఆపరేషన్ రేజ్‌పిల్ ద్వారా జిహాదీ డ్రగ్‌ను పట్టుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఇండియాలోకి ఎంటరయ్యే ప్రతి గ్రాము డ్రగ్‌ను విడిచిపెట్టేది లేదన్నారు. క్యాప్టగాన్ అనేది అంఫిటమైన్ తరహా ఉత్ప్రేరకం. ఇది నిషేధిత డ్రగ్. పశ్చిమాసియాలోని మిలిటెంట్ గ్రూపులు, వ్యవస్థీకృత నేరగాళ్లు దీన్ని వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. కన్‌సైన్మెంట్ వెనుక ఉన్న భారీ నెట్వర్క్‌ను చేధించనున్నట్లు చెప్పారు.అంతర్జాతీయంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిపై కూడా ఉక్కుపాదం మోపనున్నట్లు చెప్పారు.

## నా వ్యాఖ్యలను వక్రీకరించారు..
## భారత యువతను చూసి గర్విస్తున్నా

- సీజేఐ సూర్యకాంత్



**న్యూఢిల్లీ మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కొందరిని తాను పరాన్నజీవులుగా లేదా బొద్దింకలుగా పోల్చిన వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ స్పందించారు. ఒక కేసు విచారణ సందర్భంగా తాను మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని చెప్పారు. నకిలీ సర్టిఫికెట్‌లు, బోగస్ డిగ్రీలతో మీడియాలోకి, న్యాయవ్యవస్థలోకి, ఇతర వృత్తుల్లోకి ప్రవేశించేవారిని ఉద్దేశిస్తూ తాను ఈ వ్యాఖ్యలు చేశానని అన్నారు. అలాంటి వారే మీడియా, సోషల్ మీడియా తోపాటు ఇతర రంగాల్లోకి చొరబడ్డారని అన్నానని చెప్పారు. అలాంటి వారినే తాను పరాన్నజీవులుగా పేర్కొన్నట్లు తెలిపారు.కానీ మీడియాలో కొందరు తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆవేదన సీజేఐ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. భారతీయ యువతపట్ల తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. శుక్రవారం ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఒక వర్గం వక్రీకరించిన తీరును చదివి తాను ఆవేదన చెందానని చెప్పారు. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమని అన్నారు. మన దేశ యువతను చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని పేర్కొన్నారు. తనపట్ల భారత యువతకు గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. యువతను దేశాభివృద్ధికి మూలస్తంభాలుగానే చూస్తానని సూర్యకాంత్ తెలిపారు.

## థాయిలాండ్ లో ఘోర ప్రమాదం

.8మంది మృతి



**బ్యాంకాక్ మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
థాయిలాండ్ లో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. రైలు ఢీకొనడం వలన చెలరేగిన మంటలు బస్సును, సమీపంలోని వాహనాలను చుట్టుముట్టాయి. ఈ ప్రమాదంలో రు 8మంది మరణించగా, మరో 25 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. రైలు ఢీకొనడంతో మంటలు చెలరేగాయని, అవి బస్సును, సమీపంలోని వాహనాలను చుట్టుముట్టాయని అన్నారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందిని, సహాయక బృందాలను ఘటనా స్థలానికి పంపినట్లు ప్రకటించారు. ప్రస్తుతం మంటలను అదుపులోకి తీసుకువచ్చారని, బాధితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రమాదానికి గల కారణంపై దర్యాప్తు కొనసాగుతోంది.

## ప్రేమలు కురియాలి

ప్రేమలు పంచితేనే ప్రేమలు చిగురిస్తాయి
ప్రేమలు పంచితేనే బంధాలు నిలబడతాయి
ప్రేమలు వంచితేనే కుళ్ళును ప్రేరేపిస్తాయి
ప్రేమలు వంచితేనే అనుబంధాలు దూర మౌతాయి
అహము త్రుంచితేనే ప్రేమలు నిలబడతాయి
అహము త్రుంచితేనే ప్రేమలు కొత్తచిగురు తొడుగుతాయి
ప్రేమలునటనవైతే ఈర్ష్యస్వార్థము పెరుగుతాయి
ప్రేమలు నటనవైతే దూరాన్ని పెంచుతాయి
ప్రేమలు వాస్తవమైతే అందరి హృదయాల్ని దోచుకుంటాయి
ప్రేమలు పంచితేనే గుండెలు కరిగిపోతాయి
ప్రేమలు కురిపిస్తేనే పంచభూతాలు పర్వశిస్తాయి
ప్రేమలు వర్షిస్తేనే మొలకలు శోభిస్తాయి
ప్రేమలు పంచితేనే మానవత్వపరిమళాల పరిమళిస్తాయి

సాహితీ కిరీటి సాయి టేకుర్ల
నిజామాబాద్ జిల్లా

## " శ్రీకాకుళ వైభవం"

సీ:
ఆదిత్యుడుకొలువై యరసవల్లినియిల
ప్రజలకు నారోగ్య ఫలములిడుచు
కూర్మనాథుండిట కూర్మాలయమునందు
పుడమియిడుములను మోయుచుండు
శ్రీముఖలింగాన శివమూర్తి శివములు
కురిపించి కాచుచు నిరతముగను
సాలిహుండమునందు శాంతిని సిద్ధించు
సిద్ధార్థునిపలుకుల్ చింతదీర్చు

తే.గీ:
నిట్టి క్షేత్రము లెన్నొయీ మట్టియందు
వెలసి నలుదెసలకుకీర్తి వెదలివెడలి
విశ్వ మందున గొప్పగా వెలుగుచున్న
ఘనచరితగల పురము శ్రీకాకుళమ్ము!

రఘుపాత్రుని.సాయిశివ
బ్రాహ్మణతర్లా గ్రామం, శ్రీకాకుళం

# మాల్దీవుల్లో విషాదం..

**స్కూబా డైవింగ్‌కు వెళ్లి ఐదుగురు మృతి..
కొనసాగుతున్న గాలింపు**



**న్యూఢిల్లీ మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పర్యాటక కేంద్రమైన మాల్దీవుల్లో విషాదం జరిగింది. అక్కడి దీవుల్లోని ఒక సముద్ర గర్భంలోని గుహలోకి స్కూబా డైవింగ్ చేస్తూ వెళ్లిన ఐదుగురు అన్వేషకులు ప్రాణాలు కోల్పోయారు. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద స్కూబా డైవింగ్ ప్రమాదమని అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. స్థానిక మీడియా, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటలీకి చెందిన మోనికా మాంటెఫాల్కన్, జార్జియా సోమాకల్, ఫెడెరికో గ్వాల్టెరి, మ్యురియెల్ ఒడెనినో, జియాన్లుకా బెనెడెట్టి అనే ఐదుగురు స్కూబా డైవర్లు వావు అటోల్ అనే సముద్ర గర్భంలోని గుహలోకి గురువారం నాడు అన్వేషణకు వెళ్లారు.ఇది దాదాపు 50 మీటర్ల లోతు కలిగి ఉంటుంది. నీళ్లలో అన్వేషణకు వెళ్లిన వారు ఎంతసేపటికీ పైకి రాలేదు. దీనిపై సమాచారం అందుకున్న అధికారులు, రక్షక దళాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. ఐదుగురి కోసం అన్వేషణ సాగిస్తున్నాయి. వీరిలో బెనెడెట్టి అనే ఒక స్కూబా డైవర్ మృతదేహం మాత్రమే దొరికింది. నీళ్లలో గుహ ముఖద్వారం వద్ద అతడి మృతదేహం లభ్యమైంది. మిగతా నలుగురి కోసం ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. శుక్రవారం నుంచి ఈ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఎనిమిది మంది డైవర్లు ఇందులో పాల్గొంటున్నట్లు మాల్దీవ్స్ అధికారులు తెలిపారు. ఇటలీకి చెందిన మరో ఇద్దరు డైవర్లు కూడా సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.ఈ విషయంలో ఇటలీ ప్రభుత్వం కూడా సహకారం అందిస్తోందన్నారు. కాగా, ఈ ఐదుగురు స్కూబా డైవర్ల మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, లోపలి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడమే కారణాలుగా అనుమానిస్తున్నారు.

## తమిళనాడు మంత్రులకు
# శాఖలు కేటాయింపు..

**-సీఎం విజయ్ వద్ద హోం శాఖ**



**చెన్నై మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తమిళనాడులో కొత్తగా ఏర్పడిన టీవీకే ప్రభుత్వంలోని మంత్రులకు శాఖలను శనివారం కేటాయించారు. హోం, పోలీస్, మహిళా శిశు సంక్షేమం వంటి కీలక శాఖలను ముఖ్యమంత్రి విజయ్ తన వద్దే ఉంచుకున్నారు ప్రజా, సాధారణ పరిపాలన, రెవెన్యూ, ప్రత్యేక కార్యక్రమాల అమలు, యువజన, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమం, పురపాలక పరిపాలన, పట్టణ, నీటి సరఫరా శాఖల బాధ్యతలు కూడా ఆయన నిర్వహించనున్నారు.కాగా, సీనియర్ నేత కేఏ సెంగోట్టయ్యన్‌కు ఆర్థిక శాఖ కేటాయించారు. కొత్త ప్రభుత్వంలో ఆర్థిక, పెన్షన్లు, పెన్షన్ అలవెన్సుల శాఖలను ఆయన నిర్వహిస్తారు. విజయ్ కేబినెట్‌లో పిన్న వయస్కురాలైన మంత్రి సెల్వి ఎస్ కీర్తనకు పరిశ్రమల శాఖను కేటాయించారు. పెట్టుబడుల ప్రోత్సాహ శాఖ బాధ్యతలను కూడా ఆమె పర్యవేక్షిస్తారు. మరోవైపు టీవీకేలో కీలకమైన ఎన్ ఆనంద్ గ్రామీణాభివృద్ధి, జలవనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీలు, పంచాయతీ యూనియన్, పేదరిక నిర్మూలన, గ్రామీణ రుణగ్రస్తత, చిన్న నీటిపారుదలతో సహా సాగునీటి ప్రాజెక్టులు ఆయన పరిధిలోని శాఖల్లో ఉన్నాయి. మరో మంత్రి ఆదవ్ అర్జునకు ప్రజా పనులు, క్రీడాభివృద్ధి శాఖలు కేటాయించారు. క్రీడాభివృద్ధితో పాటు భవనాలు, రహదారులు, చిన్న ఓడరేవులతో సహా ప్రజా పనులను ఆయన పర్యవేక్షిస్తారు. డాక్టర్ కేజీ అరుణ్‌రాజ్‌కు ఆరోగ్యం, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖలను కేటాయించారు.కాగా, పి. వెంకటరమణన్‌కు ఆహార, పౌర సరఫరాల శాఖలు లభించాయి. వినియోగదారుల పరిరక్షణ, ధరల నియంత్రణ వ్యవహారాలు కూ ఆయన పర్యవేక్షణలో ఉన్నాయి. మరో మంత్రి ఆర్. నిర్మల్ కుమార్‌కు ఇంధన వనరులు, న్యాయ శాఖ బాధ్యతలు అప్పగించారు. విద్యుత్, సంప్రదాయేతర ఇంధన అభివృద్ధి, న్యాయ శాఖ, న్యాయస్థానాలు, జైళ్లు, అవినీతి నివారణ, శాసనసభ, గవర్నర్, ఎన్నికలు, పాస్‌పోర్ట్‌ల శాఖలు ఆయన పరిధిలోకి వస్తాయి. మంత్రి రాజ్‌మోహన్‌కు పాఠశాల విద్య, తమిళ అభివృద్ధి, సమాచార, ప్రచార శాఖ బాధ్యతలు అప్పగించారు. పురావస్తు శాస్త్రం, తమిళ అధికార భాష, తమిళ సంస్కృతి, ఫిల్మ్ టెక్నాలజీ, సినిమాటోగ్రాఫ్ చట్టం, న్యూస్‌ప్రింట్ నియంత్రణ, స్టేషనరీ, ప్రింటింగ్, ప్రభుత్వ ముద్రణాలయాలను కూడా ఆయన పర్యవేక్షిస్తారు. మరో మంత్రి డాక్టర్ టి.కె. ప్రభుకు సహజ వనరుల శాఖను కేటాయించారు. ఖనిజాలు, గనుల శాఖల బాధ్యతలను ఆయనకు అప్పగించారు.

# 18న కేరళలో యూడిఎఫ్ ప్రభుత్వం

**-నేడు గవర్నర్‌కు మంత్రుల జాబితా**
**-కాబోయే సిఎం అభ్యర్థి సతీషన్ వెల్లడి**



**తిరువనంతపురం,మే 16 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేరళంలో యూడీఎఫ్ ప్రభుత్వం 18న కొలువు తీరనుంది. మంత్రివర్గం ఏర్పాటుపై భాగస్వామ్య పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, ఈనెల 17వ తేదీ ఆదివారంనాడు మంత్రుల జాబితాను గవర్నర్‌కు అందజేస్తామని ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్నట్టు వీడీ సతీశన్ తెలిపారు. మే 18న తనతో పాటు మంత్రులంతా ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్) నేతలతో శనివారంనాడు సమావేశానంతరం మీడియాతో సతీశన్ మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని విమర్శలుచేసినా సెక్యులర్ విధానాన్ని కొనసాగించేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు సతీశన్ చెప్పారు. 'కేరళంలో కొన్ని శక్తులు విద్వేష ప్రచారం సాగిస్తున్నాయి.కానీ ముస్లిం లీగ్, వారి నేత పనక్కాడ్ సైయిద్ సాదిఖ్ అలి బలమైన సెక్యులర్ విధానాలకు కట్టుబడి ఉన్నారు. యూడీఎఫ్ కూడా సెక్యులర్ విధానానికి కట్టుబడి ఉంది. ఈ విధానాన్ని కొనసాగిస్తాం' అని వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఐయూఎంఎల్‌తో యూడీఎఫ్ పొత్తును బీజేపీ, సీపీఎం లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేశాయని, కానీ ప్రజలు ఆ ఆరోపణలను తిప్పికొట్టి 102 సీట్లలో తమను గెలిపించారని సతీశన్ చెప్పారు. కాగా, దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్ చెన్నితాల నివాసానికి వెళ్లి సతీశన్ కలుసుకున్నారు. మంత్రివర్గం కూర్పు, శాఖలపై ఆయనతో చర్చించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌పై యూడీఎఫ్ విజయం సాధించింది. 140 స్థానాల్ల 102 సీట్లు గెలుచుకుంది. 2021 నుంచి విపక్ష నేతగా సతీశన్ వ్యవహరిస్తూ ఎల్‌డీఎఫ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో ఆయనను సీఎం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది.